




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :64 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 7 నవంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :64 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 7 NOVEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం...

## రూ.1000 కోట్ల పెట్టుబడులు, రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యం




- సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రి పార్థసారథి
- వరల్డ్ డ్రోన్ డెస్టినేషన్ గా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లు
- రూ.3 వేల కోట్ల రాబడే లక్ష్యంగా చర్యలు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన నేడు రాష్ట్ర కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన అనంతరం, మంత్రి పార్థసారథి మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఏపీ డ్రోన్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రూ.1000 కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా డ్రోన్ పాలసీకి రూపకల్పన చేసినట్టు తెలిపారు. డ్రోన్ రంగంలో రూ.3 వేల కోట్ల రాబడి సాధ్యమవుతుందని, 40 వేల ఉద్యోగాల కల్పన జరుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ డ్రోన్ గమ్యస్థానంగా ఏపీ... డ్రోన్ హబ్ గా ఓర్వకల్లును తీర్చిదిద్దుతామని మంత్రి పార్థసారథి వివరించారు. 300 ఎకరాల్లో డ్రోన్ తయారీ, టెస్టింగ్, ఆర్ అండ్ డి ఫెసిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని... రాష్ట్రంలో 50 డ్రోన్ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఏపీలో 20 రిమోట్ పైలెట్ ట్రైనింగ్ కేంద్రాలు నెలకొల్పుతామని, 25 వేల మందికి డ్రోన్ పైలెట్లుగా శిక్షణ ఇస్తామని చెప్పారు. డ్రోన్ రంగంలో పరిశోధన చేసే విద్యాసంస్థలకు రూ.20 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి వివరించారు. ఇక, 2014-18 మధ్య నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ఆమోదం లభించిందని వెల్లడించారు. ఈ కేబినెట్ సమావేశంలోనే ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0ని కూడా ఆమోదించారని తెలిపారు.

డేటా సెంటర్లు అనేది అతి పెద్ద మార్కెట్ గా ఉందని... ముంబయి, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాల్లో డేటా సెంటర్లు నెలకొల్పుతున్నారని... హైదరాబాద్ కంటే భూముల విలువ చౌకగా ఉన్నప్పటికీ పెట్టుబడిదారులు మన రాష్ట్రానికి రావడంలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ మార్కెట్ ను దృష్టిలో ఉంచుకుని ఏపీ డేటా సెంటర్ పాలసీ 4.0కి ఆమోదం తెలిపినట్టు స్పష్టం చేశారు.

# ట్రంప్ గెలిచేశాడు.. 47వ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక

- అమెరికన్లకు స్వర్ణ యుగం రాబోతోంది.. విజయంపై ట్రంప్ ఫస్ట్ రియాక్షన్
- ఆ రోజు దేవుడు నన్ను కాపాడింది ఇందుకే.. విజయోత్సవ ప్రసంగంలో ట్రంప్ భావోద్వేగం
- అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్.. నా గెలుపులో అతడిదే కీ రోల్: ట్రంప్





- అమెరికాకు మంచి రోజులు వచ్చాయంటూ ట్రంప్ వ్యాఖ్య
- ఫ్లోరిడాలోని తన పామ్ బీచ్ లో ప్రసంగించిన కాబోయే అధ్యక్షుడు
- అందరికీ ధన్యవాదాలు అంటూ స్పీచ్ ప్రారంభించిన ట్రంప్
- గెలుపు తర్వాత ట్రంప్ తొలి ప్రసంగం... ఐ లవ్యూ అంటూ ఎలాన్ మస్క్ పై ప్రశంసల జల్లు
- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం
- తన గెలుపులో మస్క్ దే కీలకపాత్ర అన్న ట్రంప్
- మస్క్ వంటి జీనియస్ లు అమెరికాకు అవసరమని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ చేసిన డోనాల్డ్ ట్రంప్ గెలిచేశాడు.. కమలా హారిస్ ను చిత్తు చేసి.. రెండో సారి అధ్యక్ష పీఠం ఎక్కనున్నాడు ట్రంప్. అమెరికాకు 47వ అధ్యక్షుడిగా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నాడు ట్రంప్.అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ 277 సీట్లలో విజయం సాధించగా.. కమలా హారిస్ 226 సీట్లలో గెలుపొందారు. మ్యాజిక్ ఫిగర్ 270. మొత్తం స్థానాలు 538.. ఇంకా 35 స్థానాల్లో ఫలితాలను ప్రకటించాల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రకటించిన రిజల్ట్ తోనే.. ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ దాటి.. అదనంగా ఏడు స్థానాల్లో గెలుపొందాడు. ట్రంప్ గెలుపుతో రిపబ్లికన్ పార్టీలో సంబరాలు అంబరాన్ని అంటాయి. గతం కంటే భిన్నంగా ఈసారి అమెరికా అధ్యక్ష ఎన్నికలు చాలా హోరాహోరీగా సాగాయి. రెండోసారి అధ్యక్ష పీఠంపై

వివరాలు 2లో..

# కడప జిల్లా ఎస్పీపై బదిలీ వేటు



- పవన్, లోకేశ్, అనితలపై వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టులు
- రవీంద్రారెడ్డిపై చర్యలు తీసుకోకపోవడంపై ప్రభుత్వం ఆగ్రహం
- కడప జిల్లాలో సీఐ సస్పెన్షన్

**పెన్ పవర్ డెస్క్:**కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుపై ఏపీ ప్ర భుత్వం బదిలీ వేటు వేసింది. సోషల్ మీడి యాలో వైసీపీ నేత వర్రా రవీంద్రారెడ్డి చేసిన పోస్టులపై

వివరాలు 2లో..

# మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ



- 2020లో వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ
- ఈ ఘటనలో మరియమ్మ అనే మహిళ మృతి
- సురేశ్ ను 78వ నిందితుడిగా చేర్చిన పోలీసులు
- బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించిన నందిగం సురేశ్
- బెయిల్ పిటిషన్ ను కొట్టివేసిన హైకోర్టు

వివరాలు 2లో..

# అమెరికా ఉపాధ్యక్షుడు ఆంధ్ర అల్లుడే!

- అమెరికా ఉపాధ్యక్ష అభ్యర్థి జేడీ వాన్స్ భార్య ఉష తెలుగు సంతతి మహిళ
- ఉషా చిలుకూరికి విశాఖ వాసులతో బంధుత్వం
- ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస



**పెన్ పవర్ డెస్క్:**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం దాదాపు ఖరారైంది. దాంతో రెండోసారి అగ్రరాజ్యం అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇక రిపబ్లికన్ పార్టీ తమ ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక తాజాగా విజయోత్సవ ప్రసంగంలోనూ ట్రంప్.. వాన్స్‌ను ప్రశంసలతో ముంచెత్తారు కూడా. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలుగింటి అల్లుడు. ఆయన భార్య ఉష తెలుగు సంతతికి చెందిన వారు. ఉషా చిలుకూరి విశాఖపట్నం వాసులకు బంధువు అవుతారు. గతేడాది వరకూ విశాఖలోని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేసిన శాంతమ్మ మనుమరాలు ఉషా చిలుకూరి. దీంతో ఆంధ్ర అల్లుడు అమెరికా ఉపాధ్యక్షుడు కానున్నారు.

వివరాలు 2లో..

# వైసీపీ కార్యకర్త రవీంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుని వదిలేసిన పోలీసులు...

## సీఎం చంద్రబాబు ఫైర్

- 41-ఏ కింద నోటీసులు ఇచ్చి బుధవారం తెల్లవారుజామున పంపించిన పోలీసులు
- మరో కేసు విషయమై ఇంటికి వెళ్లగా రవీంద్రారెడ్డి పరారైనట్టు గుర్తింపు
- పోలీసుల తీరుపై ముఖ్యమంత్రితో పాటు డీజీపీ ద్వారకా తిరుమల రావు ఆగ్రహం
- గతంలో చంద్రబాబు, పవన్, లోకేశ్‌పై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వర్రా

**పెన్ పవర్ డెస్క్:** వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమ యంలో నాటి విపక్ష నాయకులు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌తో పాటు లోకేశ్, వంగలపూడి అనితలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు

వివరాలు 2లో..



# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అప్పలనాయుడు పేరును ప్రకటించిన జగన్

- విజయనగరం జిల్లా నేతలతో జగన్ భేటీ
- సమావేశంలో అప్పలనాయుడు పేరు ప్రకటించిన జగన్
- అప్పలనాయుడు అనుభవం ఉన్న నాయకుడన్న వైసీపీ అధినేత

**పెన్ పవర్ డెస్క్:**విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనా యుడు పేరును వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. విజయ నగరం జిల్లా పార్టీ నేతలతో జగన్ ఈరోజు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలోనే అప్పలనాయుడు పేరును ప్రకటించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ...

వివరాలు 2లో..



# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

### ఇటీవల అమెరికాలో లోకేశ్ పర్యటన

### లోకేశ్ టూర్ గ్రాండ్ సక్సెస్ అయిందన్న మంత్రులు


### లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని కితాబు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ మంత్రి నారా లోకేశ్ కు ఇవాళ ఇతర మంత్రులు అభి నందనలు తెలియజేశారు. ఏపీ కేబినెట్ మంత్రులు ఉం డవల్లిలోని లోకేశ్ నివాసానికి వచ్చారు. లోకేశ్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అమెరికాలో వారం రోజుల పాటు సాగించిన పెట్టుబడుల యాత్రను లోకేశ్ గ్రాండ్ సక్సెస్ చేశారని మంత్రులు కొనియాడారు. ఏపీకి పెట్టుబడులు రాబట్టేందుకు, పారిశ్రామికవేత్తల్లో



వివరాలు 2లో..

# ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి సుప్రీంకోర్టులో భారీ ఊరట



- 7,500 కేజీల లోపున్న రవాణా వాహనాలను ఎల్ఎంవీ లైసెన్స్ హోల్డర్లు నడపొచ్చన్న సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం
- వారు వాహనాలు నడపడానికి, రోడ్డు ప్రమాదాలకు సంబంధం లేదన్న ధర్మాసనం
- మోటారు వాహనాల చట్టం 1988లో పేర్కొన్న నియమాలు దీనికి వర్తించవని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# 1931 జనాభా లెక్కలేనా..

దేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించాలన్నా.. వెనుకబడిన వర్గాలు ముందుకు వెళ్లాలన్నా.. కులగణన ఒకటే మందు అని చాలా మంది నమ్ముతున్నారు. జమానా లెక్కలు కాకుండా లేటెస్ట్ సెన్సెస్ తోనే అసలైన పేదల గుర్తింపు సాధ్యమవుతుందన్నారు. ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేయబోతున్న సర్వే దేశానికే రోల్ మోడల్ గా ఉంటుందంటున్నారుబీసీలకు రిజర్వేషన్లు, వారి జనగణన ఇష్యూ దేశవ్యాప్తంగా మరోసారి హాట్ టాపిక్ అవుతోంది. దేశంలో బీసీల జనాభా లెక్కలు తీయాలన్న డిమాండ్లు ఈనాటివి కావు. అయితే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మాత్రం ఈ లెక్కలు తీసేందుకు ముందుకు రావడం లేదంటున్నాయి విపక్షాలు. అసలు బీసీల్లో ఏయే కులాల్లో ఎంత మంది ఉన్నారన్న విషయం తెలిస్తే వారి సమగ్ర సంక్షేమానికి వీలవుతుందని బీసీ సంఘాల ఆలోచన. అందుకోసం బీసీ జనగణన ఒక్కటే మార్గమంటున్నారు.దేశ జనాభాలో ఎక్కువ శాతం బీసీలే ఉన్నారు. బీసీల సంఖ్య 70 కోట్ల ఉన్నట్లు ఓ అంచనా ఉంది. ఆ లెక్కన ఇది 56 శాతం. 90 ఏళ్ల నాటి డేటా ఆధారంగానే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్లు కొనసాగుతున్నాయంటున్నారు. పదేళ్లకోసారి దేశంలో జనాభాను లెక్కిస్తున్నా.. అందులో దళితులు, గిరిజనుల సంఖ్యపై మాత్రమే స్పష్టమైన సమాచారాన్ని సేకరిస్తున్నారు. అయితే జనాభాలో ఓబీసీతో పాటు ఏ ఏ కులాల వారు ఎంతమంది ఉన్నారన్న సమగ్ర సమాచారం సేకరించడం లేదు. దేశంలో 1931లో చేసిన జనాభా లెక్కలే సంపూర్ణంగా కులగణనలతో చేసిన సమగ్ర లెక్కలుగా ఉన్నాయంటున్నారు.ఇప్పటికీ అవే ఆధారంగా మారాయి. 1979లో బీపీ మండల్ నేతృత్వంలో రెండో బీసీ కమిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కమిషన్ బీసీల జనాభాను 52 శాతంగా లెక్కగట్టి వీరికి విద్య, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని 1980లో రిపోర్ట్ ఇచ్చింది. ఈ సిఫార్సులు 1992 నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలో 3,743 కులాలను బీసీలుగా మండల్ కమిషన్ తేల్చింది. అయితే కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లిస్టులో 2,479 కులాలు మాత్రమే ఉన్నాయి. సర్వే చేస్తేనే బీసీల్లో ఉన్న కులాల లెక్క తేలే ఛాన్స్ ఉందంటున్నారు.2017లో జస్టిస్ రోహిణి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ను నియమించింది. ఓబీసీ జాబితాను వర్గీకరించడం ఈ కమిషన్ పని. ఇప్పటికి ఈ కమిషన్ గడువును 13సార్లు పొడగించారు. ప్రస్తుతం బీసీల జనగణనపై కాంగ్రెస్, జేడీయూ, సమాజ్ వాదీ సహా మరికొన్ని పార్టీలు అగ్రెసివ్ గా వెళు_న్నాయి. వీలైన ప్రతిసారీ మోడీ సర్కార్ పై ఒత్తిడి పెంచుతున్నాయి. బీసీ కుల గణనతో చాలా లాభాలు ఉన్నాయని బీసీ సంఘాలు, విపక్షాలు అంటున్నాయి. వెనుకబడిన మెజార్టీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు చేయడం, జనాభాకు తగ్గట్లుగా విద్యా, ఉద్యోగాల్లో తగినంత ప్రాతినిధ్యం దొరకడం, బీసీల్లోని పేదలకు రిలీఫ్ లభిస్తుందని అంటున్నారు.సీన్ కట్ చేస్తే బీసీల లెక్కలు తీసేందుకు మోడీ ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తోందన్న ప్రశ్నలు వస్తున్నాయి. కులగణనపై సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కులాల వారీగా వెనుకబడిన తరగతుల జనగణన చేపట్టడం పాలనాపరంగా కష్టమని తెలిపింది. అయితే దీన్ని విపక్షాలు, బీసీ సంఘాలు తప్పు బట్టాయి. బీసీ కులాల వారీ లెక్కలు తీస్తే అందరికీ రిజర్వేషన్లు కల్పించడం కష్టమన్న ఆలోచనతో ఉన్నారా అన్న డౌట్లు వస్తున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50 శాతం దాటొద్దని సుప్రీం తీర్పు ఉంది. ఆ లెక్కన చూసినా ఈ సబ్జెక్ట్ ముట్టుకుంటే మొదటికే ఇబ్బంది వస్తుందన్న ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ఉందా అన్నది కీలకంగా మారింది.నిజానికి 2010లో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు.. ఇదే బీజేపీ నాయకులు.. బీసీ కులాల వారిగా లెక్కలు తీయాలని పార్లమెంటులో డిమాండ్ చేశారు. ఇప్పుడు అదే బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది. అటు బీసీల కులాల వారీ జనాభా లెక్కలు తీయడంతో పాటే పార్లమెంట్ లో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆర్.కృష్ణయ్య వంటి నేతలు డిమాండ్ చేస్తున్నారు. లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తేలాలంటే, బీసీల లెక్కలు తప్పనిసరిగా ఉండాలని గతంలో సుప్రీం ఆదేశించింది. లేకపోతే రిజర్వేషన్లు లేకుండానే ఎన్నికలు జరపాలని గతంలో తీర్పు ఇచ్చింది. దీంతో చాలా రాష్ట్రాల్లో కన్ఫ్యూజన్ మొదలైంది. కొన్ని రాష్ట్రాలు సొంతంగా బీసీల లెక్కలు తీసే పనిలో పడ్డాయి. ఇక తెలంగాణలో ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులను సర్వే చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఆయా ప్రాంతాలలోని జనాభాను బట్టి అక్కడ సిబ్బందిని నియమించారు. ఎన్యూమరేటర్ రోజువారీగా తనకిచ్చిన షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తయ్యే వరకు పనిచేస్తారు. నేటి నుంచి జరిగే ఈ సర్వేలో ప్రతి కుటుంబ యజమానిని నేరుగా ఎన్యుమరేటర్ కలిసి వివరాలు సేకరిస్తారు. యజమాని లేకుంటే తగిన ఆధారాలు చెప్పే ఏ కుటుంబ సభ్యుడున్నా సరిపోతుంది. ఇలా సేకరించిన సమాచారం మొత్తం ఈ నెల చివరి నాటికి ఆన్‌లైన్‌లో అప్లోడ్చేస్తారు. సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల, విద్య, ఉపాధి వంటి అంశాలను సేకరించనున్నారు. వివరాల సేకరణ అనంతరం సంబంధిత ఇళ్లకు స్టిక్కర్లు అంటించనున్నారు. ఏ రోజు.. ఏ గ్రామంలో.. ఏ వార్డులో.. ఏ సమయంలో.. సర్వే చేయపట్టనున్నారనే సమాచారాన్ని ముందే ఆయా ప్రాంతాల్లోని వారికి చాటింపు, మైకుల్లో ప్రచారం ద్వారా తెలియజేస్తారు. సర్వేలో భాగంగా ఎలాంటి ఫొటోలు, గుర్తింపు పత్రాలు స్వీకరించరు.

# ట్రంప్ గెలిచేశాడు.. 47వ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక

- మొదటి పేజీ తరువాయి

ఎలాగైనా కూర్చోవాలన్న కసితో ట్రంప్ చేసిన ప్రచారం ఎట్టకేలకు ఫలించింది. ట్రంప్ కు ధీటుగానే అధికార డెమొక్రటిక్ పార్టీ శక్తివంచన లేకుండా ప్రయత్నించింది. ప్రస్తుత అధ్యక్షుడు బైడెన్ ను కాదని.. వైస్ ప్రెసిడెంట్ కమలా హారిస్ ను అధ్యక్షురాలిగా బరిలోకి దింపింది డెమొక్రటిక్ పార్టీ. కమలాహారిస్ వర్సెస్ ట్రంప్ మధ్య ప్రచారం జోరుగా సాగింది. ముఖ్యంగా వలసలు, ఫ్రీడం ఆఫ్ స్పీచ్, ఆర్థిక వ్యవస్థ, ధరల పెరుగుదల, ఆయా దేశాల్లో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా జోక్యం వంటి అంశాలను ప్రధానంగా ప్రచార అస్త్రాలు అయ్యాయి. డెమొక్రటిక్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికాలోకి అక్రమ వలసలు భారీగా ఉన్నాయని.. దేశ భద్రతకు ఇది ముప్పు అనేది ట్రంప్ మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు. ఇదే సమయంలో ధరల పెరుగుదల అంశం కీలకంగా మారింది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థిక వ్యవస్థ కుదేలు వంటి అంశాలు ప్రచారంలో కీలకంగా మారాయి. ట్రంప్ లేవనెత్తిన ప్రతి అంశాన్ని డెమొక్రటిక్ తరపున కమలాహారిస్ తీవ్రంగా తిప్పికొట్టినా.. మెజార్టీ ప్రజలు మాత్రం మళ్లీ ట్రంప్ వైపే మొగ్గు చూపారు. ట్రంప్ వస్తేనే అన్ని సెట్ రైట్ అవుతాయని బలంగా భావించారు. అందుకు తగ్గట్టుగానే రిపబ్లికన్ పార్టీకి పట్టం కట్టారు.

**అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్.. నా గెలుపులో అతడిదే కీ రోల్: ట్రంప్**

స్పేస్ ఎక్స్, టెస్లా, ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలన్ మస్క్‌పై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసల వర్షం కురిపించాడు. స్టార్ షిప్‌ను తిరిగి బేబీ చేతుల్లో పెట్టినట్టు పెట్టాడని.. ప్రపంచంలో ఎవరికీ సాధ్యం కానిది ఎలన్ మస్క్ చేసి చూపించాడని కొనియాడారు. స్టార్ లింక్ ద్వారా ప్రపంచానికి ఇంటర్నెట్ కొత్త టెక్నాలజీని పరిచయం చేశాడని పొగిడారు. ఫ్రీడం ఆఫ్ స్పీచ్ కు నిర్వచనం ఎలన్ మస్క్ అని అభివర్ణించిన ట్రంప్.. ఎలన్ మస్క్ లాంటి జీనియస్ లు అమెరికాకు అవసరమని.. అలాంటి వారిని కాపాడుకుంటామని పేర్కొన్నారు. అమెరికా రాజకీయాల్లో కొత్త స్టార్ ఎలన్ మస్క్ అని పొగిడిన ట్రంప్.. నా విజయంలో ఎలన్ మస్క్‌దే కీలక పాత్ర అని చెప్పారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యేందుకు కావాల్సిన 270 ఎలక్టోరల్ సీట్ల మ్యాజిక్ ఫిగర్ ను ట్రంప్ రీచ్ అయ్యారు. దీంతో ట్రంప్ విజయం ఖరార్ అయ్యింది. రెండో సారి అమెరికా అధ్యక్షుడిగా గెలుపొందటంతో 2024, నవంబర్ 6 బుధవారం ఫ్లోరిడాలో ట్రంప్ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగానే మస్క్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. అమెరికాలో కీలకమైన స్వింగ్ స్టేట్లలో విజయంపై ట్రంప్ ఆనందం వ్యక్తం చేశారు. అమెరికా ప్రజలు గొప్ప విజయాన్ని అందించారని..

మరోసారి వారి కోసం కోసం పనిచేస్తానని అన్నారు. అమెరికా ప్రజలు పవర్‌ఫుల్ తీర్పు ఇచ్చారని.. ఎవరూ ఊహించని విజయాన్ని అందుకున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు దేవుడు తన ప్రాణాలను కాపాడాడని అన్నారు.ఘన విజయం అందించిన అమెరికన్లకు ఈ సందర్భంగా ట్రంప్ ధన్యవాదాలు తెలిపారు. ఇది అమెరికన్లు సాధించిన గొప్ప విజయమని అన్నారు. ఆర్థికంగా అమెరికా తిరిగి కోలుకునేందుకు ఈ విజయం దోహదం చేస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కు ఎలన్ మస్క్ బహిరంగా మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. మద్దతు ప్రకటించడమే కాకుండా ట్రంప్ తరుపున మస్క్ ప్రచారం సైతం చేశారు.

# అమెరికా ఉపాధ్యక్షుడు ఆంధ్ర అల్లుడే!

- మొదటి పేజీ తరువాయి

90 ఏళ్ల వయస్సులోనూ విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పరిశోధనలు చేస్తున్న ప్రొఫెసర్ శాంతమ్మకు ఉష మనవరాలి వరుస అవుతారు. తెలుగు ప్రొఫెసర్‌గా పనిచేసిన శాంతమ్మ భర్త చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి కొన్నేళ్ల కిందట కాలంచేశారు. సుబ్రహ్మణ్యశాస్త్రి సోదరుడు రామశాస్త్రి కుమారుడైన రాధాకృష్ణ కుమార్తెనే ఉషా చిలుకూరి. ఉష పేరెంట్స్ ఎప్పుడో అమెరికాలో స్థిరపడ్డారని ఆమె అక్కడే పుట్టి పెరిగిన నేపథ్యంలో అంతగా పరిచయం లేదని శాంతమ్మ తెలిపారు. వాన్స్ అభ్యర్థిత్వం, తమ బంధుత్వం గురించి తెలిశాక పలువురు ఫోన్ చేసి అభినందించినట్టు శాంతమ్మ చెప్పారు.అమెరికా ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ఎన్నికైన నేపథ్యంలో ఆయన భార్య ఉషా చిలుకూరి పేరు ఇప్పుడు ఒక్కసారిగా మళ్లీ మార్మోగిపోతోంది.

# ఎల్‌ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వారికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

**పెన్ పవర్ డెస్క్:**లైట్ మోటార్ వెహికల్ (ఎల్‌ఎంవీ) లైసెన్స్ కలిగిన డ్రైవర్లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఎల్‌ఎంవీ కేటగిరీలోని ట్రాన్స్‌పోర్టు వాహనాలను డ్రైవ్ చేసేందుకు వారికి ప్రత్యేకంగా ఎలాంటి ఆమోదం అవసరం లేదని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసింది. 7,500 కేజీల లోపు బరువున్న వాహనాలను ఎల్‌ఎంవీ లైసెన్స్ కలిగిన డ్రైవర్లు నడపవచ్చని పేర్కొంది. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ఎల్‌ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్లు ట్రాన్స్‌పోర్టు వాహనాలను నడపడం కారణమని నిరూపించేందుకు ఎలాంటి ఆధారాలు లేవని ధర్మాసనం స్పష్టం చేసింది. మోటారు వాహనాల చట్టం 1988లో పేర్కొన్న అదనపు అర్హత ప్రమాణాలు, దాని కింద రూపొందించిన నియమాలు మధ్యస్థ/భారీ రవాణా వాహనాలు 7,500 కేజీల కంటే ఎక్కువ స్థూల బరువు కలిగిన ప్రయాణికుల వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.

# మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు హైకోర్టులో ఎదురుదెబ్బ

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ కు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ అనే మహిళ హత్య కేసులో బెయిల్ కోరుతూ పిటిషన్ వేసిన ఆయనకు నిరాశ ఎదురయింది. ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది. కేసు వివరాల్లోకి వెళితే... 2020లో తుళ్లూరు మండలం వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. ఈ ఘటనలో వెలగపూడికి చెందిన మరియమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. ఈ కేసులో నందిగం సురేశ్ ను పోలీసులు 78వ నిందితుడిగా చేర్చారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తొలుత గుంటూరు కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అభ్యర్థనను గుంటూరు కోర్టు తిరస్కరించింది. దీంతో, ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు ఈరోజు బెయిల్ పిటిషన్ ను కొట్టివేసింది.

# వైసీపీ కార్యకర్త రవీంద్రారెడ్డిని అదుపులోకి తీసుకుని వదిలేసిన పోలీసులు...

- మొదటి పేజీ తరువాయి

పెట్టిన పులివెందులకు చెందిన వైసీపీ కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే.

అయితే బుధవారం తెల్లవారుజామున రవీందర్ రెడ్డిని వదిలేశారు. కడప తాలుకా పోలీసులు 41-ఏ నోటీసు ఇచ్చి అతడిని ఇంటికి పంపించి వేశారు. పిలిచినప్పుడు విచారణకు హాజరు కావాలని చెప్పి విడిచిపెట్టారు. అయితే మరో కేసు విషయమై వర్రా రవీంద్రారెడ్డిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ఇంటికి వెళ్లగా అతడు పరారయ్యాడని గుర్తించారు. దీంతో రవీంద్రారెడ్డిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు మొదలుపెట్టారు.ఆచూకీ కోసం అతడి కుటుంబసభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని చింతకొమ్మదిన్నె పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నట్టు తెలుస్తోంది. వర్రా రవీంద్రారెడ్డిపై మంగళగిరితో పాటు హైదరాబాద్‌లో కూడా పలు కేసులు ఉన్నాయి. నిన్న (మంగళవారం) పులివెందులలో అరెస్ట్ చేసి అక్కడి నుంచి కడప తీసుకెళ్లి రహస్యంగా విచారించారు. అయితే అనూహ్యంగా వదిలిపెట్టడం చర్చనీయాంశంగా మారింది.

**సీఎం చంద్రబాబు సీరియస్**

వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త వర్రా రవీంద్రారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టే తీసుకుని వదిలేయడంపై సీఎం చంద్రబాబు, డీజీపీ ద్వారకా తిరుమలరావు సీరియస్ అయినట్టు తెలుస్తోంది. దీంతో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ రంగంలోకి దిగారు. ఇవాళ (బుధవారం) కడపలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లారు. వర్రా రవీంద్రారెడ్డి కేసుపై ఆరా తీశారు. ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# 131 ఏళ్ల తర్వాత... డొనాల్డ్ ట్రంప్ అరుదైన రికార్డ్

అమెరికా ఎన్నికల చరిత్రలో.. ఓ అధ్యక్షుడు తర్వాతి ఎన్నికల్లో ఓడిపోయి... ఆ తర్వాత శ్వేతసౌధాన్ని తిరిగి గెలుచుకోవడం ఇది రెండోసారి. 131 ఏళ్ల తర్వాత డొనాల్డ్ ట్రంప్ అరుదైన రికార్డ్‌ను సృష్టించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో వరుసగా రెండోసారి గెలిచిన వారు ఉన్నారు. కానీ ఓసారి పదవిని చేపట్టాక... రెండోసారి ఓడిపోయి... మూడో ఎన్నికల్లో గెలవడం రెండోసారి.

2020లో జోబైడెన్ చేతిలో ఓడిపోయిన ట్రంప్ ఇప్పుడు డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్‌పై ఘన విజయం సాధించారు. ట్రంప్ మొదటిసారి హిల్లరీ క్లింటన్‌పై గెలిచి అమెరికా అధ్యక్షుడు అయ్యాడు.

డొనాల్డ్ ట్రంప్ కంటే ముందు గ్రోవర్ క్లీవ్‌లాండ్ మాత్రమే ఇలా రెండుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తొలుత 1884లో గెలిచిన ఆయన 1888లో ఓటమి చెందారు. ఆ తర్వాత 1892 ఎన్నికల్లో గెలుపొందారు. ఇన్నాళ్ల తర్వాత మళ్లీ ట్రంప్ ఆ రికార్డ్ సృష్టించారు.



# కడప జిల్లా ఎస్పీపై బదిలీ వేటు

- మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కేవలం నోటీసులు మాత్రమే ఇచ్చి ఆయనను వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్షవర్ధన్ బదిలీపై అధికారికంగా ఉత్తర్వులు వెలువడాల్సి ఉంది. కడప జిల్లాలో మరో సీఐను కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనితలపై రవీంద్రారెడ్డి గతంలో అసభ్యకర పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అప్పలనాయుడు పేరును ప్రకటించిన జగన్

- మొదటి పేజీ తరువాయి

విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పుకాపు సామాజికవర్గానికి చెందిన బొత్స సత్యనారాయణకు అవకాశం ఇచ్చామని తెలిపారు. ఈసారి వెలమ సామాజికవర్గానికి చెందిన అప్పలనాయుడు పేరును పార్టీ నేతలు బలపరిచినందున ఆయన పేరు ఖరారు చేశామని చెప్పారు.

అప్పలనాయుడు సీనియర్ నాయకుడని, ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని జగన్ అన్నారు. సమష్టి కృషితో విశాఖ ఎమ్మెల్సీ స్థానాన్ని చేజిక్కించుకున్నామని... ఇప్పుడు అదే స్ఫూర్తితో విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీని గెలిపించుకోవాలని నేతలకు సూచించారు.

అప్పలనాయుడు నాలుగు దశాబ్దాలుగా ప్రజాజీవితంలో కొనసాగుతున్నారు. బొబ్బిలి నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019లో ప్రొటెం స్పీకర్ గా పనిచేశారు.

# మంత్రి నారా లోకేశ్ ను అభినందించిన ఇతర మంత్రులు

- మొదటి పేజీ తరువాయి

నమ్మకం కలిగించేందుకు లోకేశ్ అలుపెరుగని కృషి చేశారని అభినందించారు.నారా లోకేశ్ అమెరికా పర్యటనలో వరుస భేటీలతో ఫుల్ బిజీగా గడిపారు. దాదాపు 100 కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలను వారికి వివరించారు. ఏపీలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని, పరిశ్రమల స్థాపనకు అత్యంత అనువైన వాతావరణం ఉందని లోకేశ్ వారికి తెలియజేశారు. భారత్ లోనే బెస్ట్ ఇండస్ట్రియల్ పాలసీని ఏపీలో అమలు చేస్తున్నామని వారికి స్పష్టం చేశారు.

# అమెరికా ఎన్నికల్లో ఆరుగురు భారత సంతతి వ్యక్తుల విజయం

**గతంలో గెలిచిన ఐదుగురు ఇండియన్ అమెరికన్లు**

**కొత్తగా ఎన్నికైన సువాస్ సుబ్రహ్మణ్యం**

**ఆరుగు పెరిగిన సమోసా కాకస్ ప్రతినిధుల సంఖ్య**

అమెరికా ఎన్నికల్లో భారతీయులు సత్తా చాటారు. హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఈసారి ఆరుగురు సభ్యులు ఎన్నికయ్యారు. గతంలో ఈ సంఖ్య ఐదుగా ఉంది. ఈసారి శ్రీ తానేదార్, రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ మరోసారి గెలుపొందారు. వారితో పాటు న్యాయవాది సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి డెమొక్రటిక్ పార్టీ తరపున విజయం సాధించారు.దీంతో సమోసా కాకస్ (ప్రతినిధుల సభ, సెనెట్‌కు ప్రాతినిధ్యం వహించే ఇండియన్ అమెరికన్ల గ్రూప్)లో సభ్యుల సంఖ్య ఆరుకు చేరుకుంది.

అమిబేరా కాలిఫోర్నియాలోని 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి మరోసారి గెలిచారు. 59 ఏళ్ల అమిబేరా 2013 నుంచి ఈ స్థానం నుంచి గెలుస్తున్నారు. రాజా కృష్ణమూర్తి ఇల్లినాయ్ 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి గెలిచారు. 2016లో తొలిసారి ఆయన ఇక్కడి నుంచి విజయం సాధించారు.ప్రమీలా జయపాల్ వాషింగ్టన్‌లోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి గెలుపొందారు. 2017 నుంచి ఆమె ఇక్కడి నుంచి గెలుస్తూ వస్తున్నారు. రో ఖన్నా కాలిఫోర్నియాలోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి విజయం సాధించారు. మిచిగాన్‌లోని 13వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి శ్రీ తానేదార్ విజయం సాధించారు.

10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# మోడల్ ప్రవర్తన నియమావళి అమలు

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**గంగవరం/పాడేరు,పెన్ పవర్,నవంబర్ 6:** తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలికి ఉప ఎన్నికల సందర్భంగా మోడల్ ప్రవర్తనా నియమావళి రంపచోడవరం మరియు చింతూరు డివిజన్లలో నవంబర్ నలుగు నుంచి అమలు లో ఉందని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయి బృందాలను ఎంసీసీ మరియు బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ సమావేశాల వీడియో కవరేజీ కోసం మరియు సందర్శనలను రికార్డ్ చేయడానికి ప్రత్యేక వీడియో బృందాలను పర్యవేక్షించడానికి నియమించడం జరిగిందన్నారు . మంత్రులు మరియు ఇతర ముఖ్యమైన రాజకీయ నాయకులు అదే రోజు సాయంత్రం వీడియో రికార్డింగ్‌ని చూసి, ఏదైనా ఉల్లంఘన జరిగితే ఉన్నత అధికారులకు ఇతర సంబంధిత అధికారులకు నివేదించాలన్నారు.

# హిందూ ధర్మాన్ని కాపాడండి లేదంటే మీ పదవులు పీకేస్తా.

మహిళా అఘోరి ముఖ్యమంత్రులకు హెచ్చరిక.



**కె గంగవరం పెన్ పవర్ నవంబర్ 6:** రామచంద్రపురం మండలం దాక్షారామ పంచరామ క్షేత్రం శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం మహిళ అఘోరి దర్శించుకున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మహిళా అఘోరిని చూడ్డానికి భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు.మహిళ అఘోరి మాట్లాడుతూ ఇందు సనాతన ధర్మాన్ని రక్షించేందుకు ప్రతి దేవాలయానికి తిరుగుతున్నానని మహిళ అఘోరి తెలిపారు. అదే విధంగా మహిళలపై దాడులు,అత్యాచారాలు, గో హత్యలు అరికట్టాలని తెలిపారు. దమ్ముంటే నన్ను ఆపుకోండి లేదంటే మీ పదవులే పీకేస్తా అని ముఖ్యమంత్రులను మహిళా అఘోరి హెచ్చరించారు. తెలంగాణలో దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలనారు.లోక కళ్యాణార్థమే దేవాలయాలను సందర్శిస్తున్నాను అని తెలిపారు. భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం కాకినాడలోని శ్రీ పేట బయలుదేరి వెళ్తున్నానని మహిళా అఘోరి తెలిపారు.

# ధాన్యాన్ని, దళారులకు, మధ్య వర్తులకు , అమ్మి మోసపోకండి కలెక్టర్.





**మండపేట / అమలాపురం పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 6:**
2024-25 ఖరీఫ్ సీజన్లో ఆరుగాలం శ్రమించి పండి%శీ%చిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తు లకు అమ్ముకొని మోస పోకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీసం మద్దతు ధరలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కు మార్ రైతులకు పిలుపు నిచ్చారు. బుధవారం స్థానిక మండల పరిధి లోని ద్వార పూడి- 3 రైతు సేవా కేంద్రం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా బుధవారం (నేటి) నుండి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంద న్నారు. ఖరీఫ్ ధాన్యం కొను గోలులో విధి విధానాల మేరకు రైతులకు కొనుగోలు సమయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుం డా తగిన సహకారం అంది స్తామని తెలిపారు. రైతు తనకు నచ్చిన మిల్లును ఎంచుకునే అవకాశం ప్రస్తుత సీజన్లో కల్పించడం జరిగింద న్నారు రైతుకు రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ ఇచ్చే విధంగా చర్యలు గైకొన్నా మన్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆరుగాలం శ్రమించి పం డించిన రైతులు నష్టపో కూడదనే లక్ష్యంతో ధా న్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర కల్పించడం జరుగుతోంద న్నారు. ఇందుకు గాను కోనసీమ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనే సంచులను, హమాలిలను, రవాణా వాహ నాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిని రైతులే సమ కూర్చుకుంటే అందుక య్యే వ్యయాన్ని కూడా ప్రభు త్వమే నేరుగా రైతు ఖాతాల లో జమ చేస్తుందన్నారు. ఖరీఫ్ 2024-25 కనీస మద్దతు ధర కింద సాధారణ రకం క్వింటా దాన్యం రూ. 2300లు, 75 కేజీల ధా న్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యానికి రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740 లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిం దన్నారు. ధాన్యం కొనుగోలు చేసే సమయములో ప్రతి దశలోను రైతులు తమ మొబైల్ కి సందేశం పంపించడంతో పాటు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేది, సమయంతో కూడిన కూపన్ రైతుకు అందజేయ బడుతుం దన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్య%శీ% నమూనాలను సేకరించి, ప్రభుత్వ%శీ% వారు నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషించడం జరుగుతుంద న్నారు. నాణ్యత ప్రమాణాల కు లోబడి ఉన్నట్లయితే సదరు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నా రు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు,నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకోవడం జరుగుతుందని, ధాన్య%శీ% వివరాలతో కూడిన రశీదు రైతుకు అందచేయ బడుతుందన్నారు. ఈ వివ రాలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపబడుతుంద న్నారు. సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జీపీఎస్ తో కూడిన వాహనా లలో రవాణా చేయబడుతుం దన్నారు.సేకరించిన ధాన్యం యొక్క వివరాలు ఆన్లైన్లో నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాల యానికి పంపబడుతుందని అక్కడ నుంచే రైతు ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతా కు నేరుగా 48 గంటలలో సొమ్ము జమ చేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, ఆర్డిఓ డి అఖిల జిల్లా వ్యవసాయ అధికారి.వి బోసుబాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు డీఎస్ఓ ఉదయభాస్కర్, మార్కెటింగ్ శాఖ ఏడి కె విశా లాక్షి, జిల్లా సహకార అధికారి మురళీ కృష్ణ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు




# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదల

కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ .

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :**తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిన దృష్ట్యా జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పత్రికా విలేకరుల సమావేశంలో సంబంధిత వివరాలను మీడియాకు వివరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ను విడుదల చేసిందన్నారు. నవంబరు 11న ఎన్నికల నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు.అదే రోజునుంచి నవంబరు 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారన్నారు. ఈనెల 19 వ తారీఖున నామినేషన్లు పరిశీలన ఉంటుందని,21 వ తారీఖున నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవచ్చునని ఆయన తెలిపారు. డిశంబరు 5న పోలింగ్, డిశంబరు 9న ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఈ దృష్ట్యా తూర్పు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఎన్నికల కోడ్ ఆఫ్ కాండాక్ట్ ను(ఎంసిసి) అమలు చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారి ఉంటారని, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా కాకినాడ డిఆర్ఓ,తూర్పుగోదావరి జిల్లా డిఆర్ఓ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిఆర్ఓ, పశ్చిమగోదావరి జిల్లా డిఆర్ఓ, ఏలూరు జిల్లా డీఆర్వోలు వ్యవహరిస్తారని తెలిపారు.
ఉమ్మడి తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాలో 113 మండలాలలో మొత్తం 16316 మంది ఓటర్లు ఉన్నారని అందులో పురుషులు 9674 మంది, స్త్రీలు 6642 మంది ఉన్నారని, 116 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో డిఆర్ఓ జె.వెంకట్రావు,ఎన్నికల సెక్షన్ సూపరిన్టెండెంట్ జగన్నాధ రావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా ప్రగతి కనపరిచేందుకు చర్యలు చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన కలెక్టర్ షాన్ మోహన్**

**కాకినాడ,పెన్ పవర్ నవంబర్ 06 :** నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా వివిధ రెవిన్యూ అంశాలపై ప్రగతి కనబరిచేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.
బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ కమిషనర్ భావన ఇతర అధికారులతో కలిసి.. రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, నగర వనం, స్మశాన వాటికలు డంపింగ్ యార్డ్స్, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులు, ఉపాధ్యాయ,పట్ట భద్రులు ఎమ్మెల్సీ, సాగు నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల నమోదు, ఎన్నికల ప్రక్రియ వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులతో చర్చించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. జిల్లాలో త్వరలో జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలు,ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఓటర్ల నమోదు,జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఎన్నికల కోడ్ అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో రెవెన్యూ విషయాలపై అందిన అర్జీలపై శ్రద్ధ వహించి అర్జీదారులకు శాశ్వత పరిష్కారం అందించాలన్నారు. నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటుకు ప్రభుత్వ భూముల గుర్తింపు, జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ పనులకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన దీపం-2 పథకం అర్హతలపై






లబ్ధిదారుల విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఎన్ఎచ్ఏఐ పీడీ బెనర్జీ, ఏపీఐఐసీ జెడ్ఎం ఏ.రమణారెడ్డి, రోడ్డు భవనాలు, ఇరిగేషన్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు,అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకు వెళ్తా

● జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి



**జగ్గంపేట(గోకవరం), పెన్ పవర్, నవంబర్ 5 :** గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని వీలైనంత తొందరలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తానని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ అన్నారు. ఆయన బుధవారం గోకవరం మండలంలోని వీరలంకంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, కేర్ టేకర్ పోస్ట్ భర్తీ చేయాలని, డోర్మెంటరీలో మరో నాలుగు గదులు అవసరం ఉన్నాయని, విద్యార్థులు పడుకునేందుకు బెడ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించాలని ఉన్నతాధికారులతో మాట్లాడారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని గురుకుల పాఠశాలలను సందర్శిస్తున్నామన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం పై అధికారులతో మాట్లాడడమే కాకుండా ఆ సమస్యలను డిప్యూటీ సీఎం దృష్టికి కూడా తీసుకువెళ్తామని రమేష్ పేర్కొన్నారు. ఆయన వెంట పదిలం మురళీకృష్ణ, గాంజిగం నాని, ప్రగడ ప్రభ, గుల్లింకల నాని, నాగేశ్వరరావు, నేతల నరేంద్ర, సుంకర శివ, కుప్పల దేవి, లక్ష్మీ మంగారావు, కుప్పాల పాండవులు, రామకృష్ణ, సుంకరరాజు, రాజనాల శ్రీను తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ విగ్రహం పాక్షికంగా ధ్వంసం



● చిన వెల్లమెల్లిలో ఘటన

**ఉంగుటూరు/తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 6:** అంబేద్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన సంఘటన ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చిన వెల్లమిల్లి మంగళవారం అర్ధరాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. చిన వెల్లమిల్లి 10 సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని మంగళవారం అర్ధరాత్రి కొంత మంది దుండగులు అంబేద్కర్ విగ్రహం చేతిని ధ్వంసం చేశారు. ఉదయం ఈ విగ్రహం ధ్వంసం కావడాన్ని జై భీమ్ నాయకులు గుర్తించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆందోళన చేయాలని నిరాహార దీక్షలు చేపట్టాలని విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలని దళితులు డిమాండ్ చేశారు. అంతేకాకుండా విషయం తెలుసుకున్న చేబ్రోలు ఎస్ఐ సూర్య భగవాన్, ఉంగుటూరు డిప్యూటీ తాసిల్దార్ పోతురాజు ఆధ్వర్యంలో పలువురు వీఆర్వోలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎస్ఐ దళిత నాయకులతో గ్రామ మాజీ సర్పంచ్ మెడవంకల రత్తయ్యతో మాట్లాడారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై హామీ ఇచ్చారు. మద్యం సేవించి శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి వారు ఎవరైనా ఉంటే తనకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. మాజీ సర్పంచ్ రత్తయ్య మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను పట్టుకోవాలని కోరారు. అనంతరం విగ్రహాన్ని ధ్వంసం చేసిన చోట సిమెంటుతో అతికించారు. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## అంగన్వాడీలకు అవగాహన కల్పించిన జగ్గంపేట సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6 :** జగ్గంపేట ఐసిడిఎస్ ఆఫీస్ నందు బుధవారం జగ్గంపేట ఐసిడిఎస్ సిడిపిఓ పూర్ణిమ ఆధ్వర్యంలో జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి మండలాల అంగన్వాడీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో మహిళలు మరియు బాలల పట్ల జరుగుతున్న క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. మిషన్ వాస్తల్య, మిషన్ శక్తి భాగంగా సైబర్ క్రైమ్, గృహహింస, బాల్య వివాహాలు, బాలల పై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా నిర్మూలన, బాలకార్మికులు, బాలల భిక్షాటన డిజిటల్ అరెస్ట్ గురించి తెలియజేసారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన మహిళలకు, యుక్త వయసు బాలికలకు మీటింగ్ లు ఏర్పాటు చేసి వారందరికీ చట్టలపైన అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలకు రక్షణ గా మహిళా రక్షక్ నెంబర్ అందరి వద్ద ఉండాలని మహిళ పోలీస్ లు అందుబాటులో ఉంటారన్నారు. ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానని మొబైల్ 9494933233కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తానన్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కై పనిచేస్తానన్నారు. గ్రామాల్లో మీటింగ్ లు ఏర్పాటు చేసినప్పుడు తెలియజేస్తే హాజరై అందరికి అవగాహన కల్పిస్తానన్నారు. ఐసిడిఎస్, పోలీస్ వారు కలిసి పనిచేసి మహిళలకు రక్షణ గా ఉందామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సునీత, అమ్మాజీ బూసమ్మ, కరిమున్నీషా, నాగపర్వతి, మహిళ పోలీస్ నాగమణి, పద్మినీ ప్రియ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న తొలగని ప్లెక్సీలు





**వై రామవరం/అడ్డతీగల, పెన్ పవర్, నవంబర్ 6 :** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన మండలాల్లో ఉన్న ప్రచార ప్లెక్సీలు తొలగించ లేదని పలువురు అంటున్నారు.

ఈ నెల నాలుగో తేదీన ఎమ్మెల్సీల ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిన సంబంధిత అధికారులు స్పందించిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. పార్టీ ఏదైనా ఎన్నికల నియమావళి కచ్చితంగా పాటించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అంటున్నారు. రెండు మండలాల్లో ప్రసార ఫ్లెక్సీలు తొలగించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమే ప్రస్తుత ఎంపీడీవో కే బాపన్న దొరను వివరణ కోరగా నాలుగో తేదీన ఎన్నికల కోడ్ అమలులోనికి వచ్చిందని, ఆరవ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మీటింగ్ జరిగిందని తెలిపారు. గురువారం తొలగించడం జరుగుతుందని తెలిపారు.

## కూటూరు పంచాయితీ లోని గ్రామాలకు రోడ్లు నిర్మించండి



**కూనవరం, పెన్ పవర్, నవంబర్ 6.** కూటూరు గ్రామపంచాయతీ పరిధిలోని కూటూరు, ముళ్లూరు, కూటూరు గట్టు గ్రామాలకు రోడ్లు నిర్మించాలని పాయం సీతారామయ్య అన్నారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని కలిసి మెమోరాండం అందజేశారు. ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు నిధులు మంజూరు చేయాలని, బడి పిల్లలు కు మధ్యాహ్నం భోజనం బియ్యం ప్రతి నెల ఇవ్వాలని కోరారు. వర్షాలు, వరదలు వల్ల నష్ట పోయినా పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. 2017,2018 లో మంజూరు అయినా హౌసింగ్ కాలని బిల్లులు ప్రభుత్వం మంజూరు చేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, నూప రాజు, పద్దం రాజు, పాయం రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి లక్ష రూ, విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:** కోనసీమ తిరుమల వాడపల్లిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న స్వయంభు క్షేత్రానికి భక్తులు వేలాది గా తరలివస్తున్నారు. తెలుగు రాష్ట్రల నుండి భక్తులు తరలివచ్చి స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. బుధవారం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఒగులు మాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి

ఐ పోలవరం మండలం, గుత్తినదీవిగ్రామానికి చెందిన కంతేటి రామకృష్ణమూర్తి విజయలక్ష్మి దంపతులు వారి కుటుంబ 1,00,008 రూపాయలు విరాళంగా అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్.చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటాన్ని అందజేస్తారు.

## జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:** ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం రాష్ట్ర నదిక్కులు నుండే కాకుండా దేశ విదేశాల నుండి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ ఆలయానికి ఒక విశిష్ట కలిగి ఉంది ముందు పురుషుల రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. పురాతనమైన దేవాలయాల్లో గర్భ ప్రవేశం కలిగిన ఆలయంగా చెప్పవచ్చు. బుధ వారం ఆలయంలో జరుగుతున్న అన్నదాన పథకానికి కడప గ్రామానికి చెందిన మేధా రాకేష్ రెడ్డి దీప్తి దంపతులు ఆన్లైన్ ద్వారా 20,116 రూ,విరాళంగాపంపించారు. వీరికి పోస్ట్ ద్వారా శ్రీ స్వామి వారి చిత్రపటం, చరిత్రకలిగిన పుస్తకం శేష వస్త్రం పంపించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.వెంకటరమణమూర్తి తెలిపారు.

## ధర్నాకు భవన నిర్మాణ కార్మికులు తరలిరండి...



**రాజమహేంద్రవరం రూరల్, పెన్ పవర్ నవంబర్.6** ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ %ఎ% మిగతా కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం తూర్పుగోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశం బుధవారంఉదయంరాజమహేంద్రవరంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా కన్వీనర్ కె.రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిల్లింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ, ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక, నిర్మాణ రంగంలో ముడి సరుకులు అధిక ధర నియంత్రించాలని, బిల్డింగ్ నిర్మాణంలో సెస్ రూపంలో వసూలు చేస్తున్న నిధులు భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేయాలని, సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలి తదితర డిమాండ్ల సాధనకై నవంబర్ 11వ తేదీ చలో కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ, మేస్త్రి, సెంట్రింగ్ మేస్త్రి, రాడ్ బెండర్స్, ఎలక్ట్రిషన్,ప్లంబర్స్, పెయింటర్స్,మార్బుల్, టైల్స్,గ్రానైట్,కార్పెంటర్స్, మట్టి పని చేయువారు తదితర 36 రంగాల వారునవంబర్ 11వ తేదీ పనులు నిలుపుదల చేసి కలెక్టరేట్ కుతరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జట్లు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సప్ప రమణ, సిపిఐ నగర కార్యదర్శి వంగమూడికొండలరావు, భవననిర్మాణ కార్మిక సంఘం నాయకులు వి మహేష్ బాబు , ఆటో యూనియన్ నాయకులు రామచంద్రరావు, ఆదినారాయణ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ లావణ్య, సీపీఐ క్వారీ కార్యదర్శి టి నాగేశ్వర జట్ల సంఘము అధికారబడి దేముడు బాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా దోమల నివారణ



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 6:** సమిష్టి కృషితో దోమలను నివారించవచ్చని సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు అన్నారు. నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రకాశరావు పాలెం లో వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్య క్రమాల అమలును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందే ప్రదేశాలను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయటం ద్వారా దోమలను నివారించవచ్చని తెలిపారు. మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫైలేరియా,మెదడు వాపు వ్యాధి రాకుండా కాపాడు కోవచ్చునని చెప్పారు. దోమల వృద్ధి చెందకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి శు క్రవారం డ్రైడే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆరోగ్య కార్యదర్శి చంద్ర శృతి ఆశా వర్కర్ ప్రశాంతి, సుజాత, దుర్గ, కల్యాణి అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈలకొలను నాటుసారా బట్టీపై దాడులు.



**రంగంపేట,పెన్ పవర్,నవంబర్6:** మండల పరిధిలోని ఈలకొలను గ్రామంలో సారా బట్టీలపై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది దాడి జరిపారు. జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారీ శాఖ రాజమండ్రి అసిస్టెంట్ కమిషనర్ ఎం శివప్రసాద్ కు రాబడిన సమాచారం మేరకు ఎన్ ఫోర్స్ మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ అడబాల సతీష్ సిబ్బందితో సారాయి తయారీ స్థావరాలపై దాడులు జరిపారు. రంగంపేట మండలం ఈలకొలను గ్రామం నందు నాటు సారాయి తయారు చేస్తున్న గుత్తుల సూరిబాబు అను వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుండి 2000 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసంచేసి ప్లాస్టిక్ డ్రమ్ములు నేరస్థలం లో ధ్వంసం చేసారు .అసిస్టెంట్ కమిషనర్ ఆధ్వర్యంలో జిల్లాలోని సారాయి స్థావరాలపై విస్తృతమైన దాడులు జరుగుతాయని ఎస్సై అడబాల సతీష్ తెలియజేసినారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం సౌత్ మరియు నార్త్, కొవ్వూరు ,నిడదవోలు ,రంగంపేట, కోరుకొండ, దేవరపల్లిలోని ఏడు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో నాటు సారా తయారీ కానీ బెల్టు షాపుల విషయంలో కానీ తాము దాడులు జరిపి చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ సతీష్ తెలిపారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్స్ అప్పారావు కానిస్టేబుల్స్ రామకృష్ణ, దేవి పాల్గొన్నారు.

రంగంపేటలో ఎక్సైజ్ స్టేషన్ ఉండగా రాజమండ్రి నుంచి ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది వచ్చి ఈలకొలనులో బట్టీలపై దాడులు నిర్వహించడంపై స్థానికుల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రంగంపేట స్టేషన్కు ఫిర్యాదు చేసిన పట్టించుకోరని అపవాది ఉండడంతో రాజమండ్రి పరిధిలోని ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయానికి ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. మండల పరిధిలోని పలు గ్రామాలలో నాటు సారా తయారీ అమ్మకంతో పాటు బెల్టు షాపులు కూడా అత్యధికంగా ఏర్పాటయ్యాయి. ఈ విషయాలపై జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఏమి చర్యలు తీసుకుంటారో చూద్దాం.

# ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలుకు సహకరించాలి

● ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్



**మారేడుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 6 :** శాసనమండలి ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియామవాళి అమలులో ఉన్నదని, నిక్షపక్షపాతంగా ఎన్నికలు జరపాలంటే అందరు ఎన్నికల కోడ్ నియామవాళిని పాటించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు మేరకు మండలంలో మోడల్ కోడ్ అఫ్ కాండక్ట్ కఠినంగా అమలుచేయడం జరుగుతుందని, ఇప్పటికే అధికారులకు ఆదిశగా ఆదేశాలు జారీ చేసామన్నారు. గ్రామ పంచాయతీలలో, సచివాలయం పరిధిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల నియామవాళిని అతిక్రమించిన సిబ్బందిపై చర్యలుంటాయని అన్నారు. రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుభంద సంఘాల వ్యక్తులు ఎన్నికల ప్రవర్తన నియామవాళిని గౌరవించి మండలంలో ఎలక్షన్ కోడ్ అమలుకు సహకరించాలని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ కోరారు.

# సెల్ టవర్లు ఫుల్ సర్వీసులు నిల్



**వై రామవరం,పెన్ పవర్ ,నవంబర్ 6 :** మండలంలో బిఎస్ఎన్ఎల్ టవర్లు ఫుల్లుగా ఉన్న సర్వీసులు మాత్రం లేవని వినియోగదారుల ఆరోపిస్తున్నారు.

మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలలో బిఎస్ఎన్ఎల్ టవర్లు నిర్మించారని, చాలా టవర్లు నేటికీ వినియోగంలోనికి రాలేదని బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల ఆరోపిస్తున్నారు. ప్రతి ప్రభుత్వ ఆఫీసులలో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ లతోనే కంప్యూటర్ లు పని చేస్తున్నాయని అంటున్నారు. నిత్యం సర్వీస్ లలో అంతరాయం ఏర్పడడంతో బ్యాంకు లావాదేవీలు కూడా స్తంభించిపోతున్నాయని అంటున్నారు. ఏజెన్సీలోని ప్రతి ప్రభుత్వఉద్యోగి ఫేషియల్ అటెండెన్స్ వేయడం కొరకు బిఎస్ఎన్ఎల్ సర్వీసులు ఎంతో అవసరం అని అంటున్నారు. వై రామవరం, చవిటి దిబ్బలలో ఉన్న సెల్ టవర్ లను 4జి గా చేశారని, మిగిలిన టవర్లకు కనెక్టివిటీ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. ఇకనైనా బిఎస్ఎన్ఎల్ అధికారులు స్పందించి నిర్మాణం పూర్తయిన టవర్లకు కనెక్టివిటీ ఇవ్వాలనివినియోగదారులు కోరుచున్నారు.

# సత్య దీక్ష మాల ధారణ చేసిన 82 మంది భక్తులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్6:** స్థానిక అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి సన్నిధిలో 82 మంది భక్తులు సత్యదీక్ష మాలధారణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.నల్లమిల్లి కృష్ణబాబు ఆధ్వర్యంలో మాలాధారణ చేసి సత్య దీక్ష బూనిన భక్తులు 18 రోజులపాటు దీక్షలో ఉంటారు.ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవర దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్,ఈవో రామచంద్ర మోహన్ ఆదేశాల మేరకు ఏలేశ్వరంలో వేంచేసి యున్న అనంతలక్ష్మి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం వద్ద 18 రోజులు సత్యదీక్ష మాలధారణ చేయించినట్లు కృష్ణబాబు తెలిపారు.భక్తులకి ఆలయం వద్ద స్వామివారికి అభిషేకం పూజ అనంతరం అర్చకులు పొన్నూరు సత్యనారాయణ ఆచార్య, నరసింహఆచార్య సత్యస్వామి మాలాధారణ చేశారు.ఈ సందర్భంగా సత్య దీక్ష ప్రచార కర్త నల్లమిల్లి కృష్ణబాబు మాట్లాడుతూ 13 తేదీన అన్నవరంలో స్వామి వారి తెప్పోత్సవం,15వ తేదీన స్వామివారి గిరిప్రదక్షిణలో సత్య స్వాములు,భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.సత్య స్వాములు బూరుగుపూడి, చిన్నఏలూరు,లింగంపర్తి, ప్రత్తిపాడు చుట్టుపక్కల గ్రామాల భక్తులు 82 మంది మాలాధారణ చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోపి,పొట్ట సత్యనారాయణ,ఉల్లూరి త్రిమూర్తులు,వట్టూరి అమ్మోజి,పసుపులేటిఅర్జునరావు,సూర్యకుమారి, నామాల శీను,దాడిశెట్టి శేషగిరి తదితర భక్తులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఇరువురికి జరిమానా, పదిమందికి జైలు

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** జగ్గంపేట మరియు గండేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టినట్లు బుధవారం జగ్గంపేట సీఐ వై ఆర్కే శ్రీనివాస్ తెలిపారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుపడిన మొత్తం 12 మంది పై కేసులు నమోదు చేశారు. వారిని పెద్దాపురం కోర్టులో హాజరు పర్చగా మేజిస్ట్రేట్ జి.కృష్ణ శేషచార్య ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా, ఐదుగురికి రెండు రోజులపాటు జైలు శిక్ష, మరో ఐదుగురికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు సీఐ వైఆర్కే తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హెచ్చరించారు.

# తగ్గిన గోదావరి నీటిమట్టం-పొంచి ఉన్న ప్రమాదం.





● స్నానాలకు దిగవద్దని అధికారులు హెచ్చరిక

**దేవీపట్నం,పెన్ పవర్,నవంబర్6:** గోదావరి నీటిమట్టం భారీగా తగ్గింది.ప్రమాదకర స్థాయి నుంచి సాధారణ స్థితికి వచ్చింది.ప్రధాన రోడ్లు కనిపిస్తున్నాయి.ప్రయాణాలు సాగించేందుకు అనుకూలంగా ఉన్నాయి.అయితే గోదావరి నదిలో స్నానాలకు ఎవరూ దిగవద్దని అధికారులు మాత్రం హెచ్చరికలు చేస్తున్నారు.మూడు నెలల పాటు దేవీపట్నం మండలంలో తిష్ట వేసుకుని కూర్చున్న గోదావరి వరద ఇప్పుడు భారీగా తగ్గింది.వరద నీటితో మునిగిపోయిన ప్రాంతాలన్నీ ఇప్పుడు బయటకు కనిపిస్తున్నాయి.ముఖ్యంగా దండంగి నుంచి రావిలంక, నాగళ్లపల్లి మీదుగా గండి పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే దారి అప్పట్లో పూర్తిగా నీట మునిగింది.ఇప్పుడు ఈ ప్రధాన రోడ్డు మార్గం వాహనాలు ప్రయాణించడానికి అనుకూలంగా ఉంది.ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద నీటిమట్టం గణనీయంగా తగ్గిందని అధికారులు తెలిపారు. గోదావరి గట్టు నుంచి ప్రత్యేకంగా భారీ కంచె అధికారులు ఏర్పాటు చేశారు. ఎందుకంటే గండి పోచమ్మ తల్లి ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు రక్షణ ఏర్పాట్లు తీసుకున్నారు. గోదావరి నదిలో భక్తులెవరు స్నానాలకు దిగవద్దని, నీటిమట్టం తగ్గిన, ప్రమాదకర పరిస్థితులు నెలకొని ఉన్నాయని దేవస్థాన అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇంకా నీటిమట్టం తగ్గాల్సిన పరిస్థితి ఉందని, ప్రస్తుతం గండి పోచమ్మ తల్లి ఆలయం వద్ద నీటిమట్టం ప్రమాదకరంగానే ఉందని చెప్పారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఎవరు ఇక్కడ గోదావరిలో ఒక దిగకూడదని సూచించారు.త్వరలోనే అమ్మవారి దర్శనాలకు ఏర్పాటు చేసే అవకాశం ఉందని,ఈ విషయం పై అధికారులు నిర్ణయం తీసుకుంటున్నట్లు చెప్పారు.ముందుగా అమ్మవారి ఆలయం చుట్టుపక్కల భక్తుల కోసం ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేసిన తరువాత,అమ్మవారి దర్శనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవస్థాన అధికారులు తెలిపారు.

# పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించడం పట్ల బిజెపి నాయకులు హర్షం



**కూనవరం,పెన్ పవర్, నవంబర్ 6.** భారతీయ జనతా పార్టీ నాలుగు మండలాల కన్వీనర్లు,మండల ఎన్నికల అభ్యర్థులు,ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఎన్నికల జిల్లా పరిశీలకులు నోముల రామారావు అధ్యక్షతన పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు.ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ దేశ అభివృద్ధి లక్ష్యంగా,గ్రామీణ మారుమూల ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా బిజెపి పార్టీ పయనిస్తుందని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45 మీటర్లు నుండి 41 మీటర్లకు తగ్గించే ప్రయత్నం పట్ల హర్షం వ్యక్తపరిచారు.కొంతమంది నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలను తాము సాధించి తెచ్చినట్లు ప్రజలను మధ్య పెట్టవద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు బొల్లా ప్రసాద్, నోముల సత్తిబాబు,మండల కన్వీనర్ కరక పవన్,మోదుగ పెరమయ్య,ముత్యాల రాంబాబు, అసెంబ్లీ కో కన్వీనర్ కారం దారయ్య,ఉయికా రత్తయ్య పాల్గొన్నారు.

# వేటగాళ్లపై విచారణ చేపట్టిన అటవీ సిబ్బంది



**రాజవొమ్మంగి, పెన్ పవర్ నవంబర్ 06:** రాజవొమ్మంగి,మండలంలోని వన్యప్రాణులకు రక్షణ కరువు పెన్ పవర్ లో వచ్చిన కథనానికి రాజవొమ్మంగి అటవీ శాఖ అధికారులు ప్రతి గ్రామంలో వేటగాళ్లపై ఆరా తీస్తున్నారు వన్యప్రాణాలు తీసిన వారిని అటవీ శాఖ సిబ్బంది అదుపులోకి తీసుకుంటారా లేదా అనే విషయాలు పై కొందరు గిరిజనులు నోట నుంచి అనేక అపోహలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వన్యప్రాణాలకు రక్షణ కల్పిస్తారా లేక నిమ్మకు నీరెట్టినట్లు వ్యవహరిస్తారా అని వేచి చూడాల్సిందే ఇప్పటికైనా మండలంలోని వేటగాళ్లను శాఖ అధికారులు ఎవరినైనా గుర్తించారా వారంలో ఏదో ఒక గ్రామం నుంచి వన్యప్రాణం తీస్తున్న వేటగాళ్లు వన్యప్రాణుల కళేబరాలు గ్రామంలో అక్కడక్కడ దర్శనమిస్తున్నాయి దీనికి కారుకులెవరు సిబ్బంది లోపం వల్లే వేటగాళ్లు రెచ్చిపోతున్నారా


పెన్ పవర్

వన్యప్రాణులకు రక్షణ కరువు చోద్యం చూస్తున్న సంబంధిత శాఖ అధికారులు

epaperpenpower.in
04 Nov 2024 - Page 6

ఎందుకు శాఖ అటవీ అధికారులు వేటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు తెలియాల్సి ఉంది.



# పంటల భీమాపై రైతులకు అవగాహన.










**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 6:** మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంటల భీమా పై రైతులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. వ్యవసాయ దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహింపబడిన కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి.జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ అనే పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు. ఈ పథకం లబ్దిదారులు అందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన( పిఎం జె జె బి వై) పథకం నందు 50 సంవత్సరాల లోపు వయస్సు రైతులు 436 రూపాయలు, 70 సంవత్సరాలు లోపు వయసు రైతులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి ఎం ఎస్ బి వై) నందు 20 రూపాయలు ప్రీమియం చెల్లించడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రెండు లక్షల రూపాయల-ప్రమాద భీమాకు అర్హులు అవుతారన్నారు. అలాగే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన అనే పథకం(పి ఎం ఎఫ్ బి వై) ద్వారా పంట భీమా వర్తింపచేయడం జరుగుతుందన్నారు. పంట రుణం తీసుకోని రైతులు

వరి ఒక ఎకరానికి 630 రూపాయలు డిసెంబర్31 లోగా,మినుము, పెసలు ఒక ఎకరానికి రూ.300 రూపాయలు డిసెంబర్ 15 వ తేదీలోపు తెలిపిన పథకాల రిజిస్ట్రేషన్ కొరకు ప్రీమియం చెల్లించుటకు దగ్గరలో ఉన్న సి ఎస్ సి(మీ సేవ ఆధార్ సెంటర్) ని సంప్రదించాలి అన్నారు.ఈ సదావకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎం ఏ ఓ కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బస్సా మహాలక్ష్మి , మైరాల కనకరావు , గ్రామ ఉద్యానవన సహాయకులు జి.నానిబాబు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకకు హాజరైన సర్పంచ్ వెంకట్రావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 6:** పెద్దేవం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కొండే వెంకటేష్ కుమార్తె తేజస్విని, సుబ్రహ్మణ్యంల నిశ్చితార్థం వేడుక ఆయన స్వగృహంలో జరిగింది. ఈ వేడుకకు గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు ముఖ్యఅతిథిగా హాజరై సుబ్రహ్మణ్యం, తేజస్వినిలను ఆశీర్వదించారు. క్రిస్టియన్ పద్దతిలో నిశ్చితార్థ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకకు ఫాస్టర్లు, దైవజనులు, సంఘ పెద్దలు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హాజరై సుబ్రహ్మణ్యం, తేజస్వినిలను ఆశీర్వదించారు.

# 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

- నోడల్ ఆఫీసర్ నరసింహ నాయక్ కి వినతిపత్రం



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** తమ డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాకినాడ జిల్లా వైద్య అధికారి,104 నోడల్ ఆఫీసర్ నరసింహ నాయక్ కి 104ఉద్యోగులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని కుటుంబ పోషణ భారమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చుతో నిర్వహించి ప్రజా ధనము వృధాకాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పియఫ్ తిరిగి చెల్లించాలన్నారు. 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని, డియస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్లను కాంట్రాక్టులో పెట్టాలని, ఉద్యోగులకు మెడికల్ ఇన్సూరెన్స్ చేయించాలని ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం త్రిమూర్తులు అధ్యక్షులు పి శ్రీకాంత్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ వెంకట్రావు, కోశాధికారి శ్రీను, డివిజన్ లీడర్లు ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలి:రొబ్బి భాస్కరరావు



**పెనుమంత్ర,పెన్ పవర్, నవంబర్-05:** దేవాంగ చేనేత వర్గానికి నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి రొబ్బి భాస్కరరావు కోరారు. బుధవారం మండలంలోని మార్టేరు దేవాంగుల కమ్యూనిటీ హాలు నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రాష్ట్ర చేనేత జనాభాలో 16 లక్షల మంది ఉన్న చేనేత దేవాంగ వర్గానికి నామినేటెడ్ పదవుల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కేవలం ఒక చేనేత వర్గానికి పదవులు ఇచ్చారన్నారు. టిడిపి స్థాపించిన నాటి నుండి దేవాంగ సమాజం అండగా ఉందన్నారు. తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి తమ సామాజిక వర్గం అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బల్ల మాసరయ్య, కార్యవర్గ సభ్యులు అల్లాడ రామకృష్ణ, వట్టం లక్ష్మణ్, కొండవీటి వీరభద్రరావు, పిచ్చుక మహేష్, అల్లాడ గిరి తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు వైద్యం అందించలేకపోవడంపై జనసేన ఇంచార్జ్ రమేష్ సీరియస్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** జగ్గంపేట మండలం గుర్రప్పాలెంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన క్షతగాత్రులకు జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సరైన వైద్యం అందించలేకపోవడంపై జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ సీరియస్ అయ్యారు. బుధవారం ఆయన జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. వైద్య సేవలు అందించాల్సిన సామాన్య ఆసుపత్రిలో వైద్యం అందించడంలో విఫలమవడంపై సూపరిండెంట్ నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానన్నారు. అలాగే వైద్యులను కలిసి ఆసుపత్రిలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీటన్నింటినీ కలెక్టర్, కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న ఆసుపత్రి శిథిలావస్థకు చేరిందని వెంటనే కొత్తగా నిర్మించిన బిల్డింగ్ లోకి హాస్పిటల్ ను మార్చాలని వైద్యులు రమేష్ ను కోరారు. దీనిపై కూడా మాట్లాడతానని తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు. ఆయన వెంట జనసేన నాయకులు సూరపురెడ్డి నరేష్, రాజనాల శ్రీను, రామవరం ఎంపీటీసీ దొడ్డా శ్రీను, మాదారపు వీరబాబు, గంధం శ్రీనివాస్ ఉన్నారు.

## హైబ్రిడ్ ఇలిజారోవ్ టెక్నిక్ ద్వారా శస్త్ర చికిత్స



- విజయవంతంగా నిర్వహించిన జిజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగ వైద్య బృందం
- అభినందించిన సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎముకల వైద్య విభాగంలో హైబ్రిడ్ ఇలిజా రోవ్ టెక్నిక్ ద్వారా బుధవారం రెండు శస్త్రచికిత్సలు విజయవంతంగా చేయటం జరిగింది. వివరాల్లోకి వెళితే గైగోల పాడు గ్రామం , కాకినాడ మండలంకు చెందిన 42 సంవత్సరముల వయస్సు గల వాసంశెట్టి అప్పారావుకి రెండు సంవత్సరముల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడికాలు తొడ ఎముక ,మోకాలు దగ్గర భాగంలో పూర్తిగా నజ్జు అయినది. అప్పట్లో దానికి సంబంధించిన శస్త్ర చికిత్స వేరేచోట చేసినప్పటికీ అది సరిగా నయం కాక నడకవిషయంలో ఇబ్బంది రీత్యా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో ఎముకల విభాగాధిపతి డా. విటల్ ని కలవటం జరిగింది. దానికి విటల్ వెంటనే స్పందించి క్లిష్టతరమైన శస్త్రచికిత్సను హైబ్రీడ్ ఇలిజారోవ్ టెక్నిక్ ను డా.లావణ్య కుమారి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ ప్రోత్సాహంతో విజయవంతం గా నిర్వహించారు.ఈ వైద్య బృందంలో డా.రాజు అయ్యంగార్ , ప్రొఫెసర్ నిమ్స్ హైద్రాబాద్ వారి సహకారంతో , ప్రొఫెసర్ హెచ్ ఓ.డి. డా విటల్ , ప్రొఫెసర్ డా . పార్ధసారథి , ప్రొఫెసర్ డా. జి.ఎస్ ముఖర్జీ, విష్ణువర్ధన్,ఆర్థోపెడిక్ అసిస్టెంట్ అనస్థీషియ ప్రొఫెసర్ హెచ్.ఓడి డా .ప్రొఫెసర్లు డా . కేతన్ కుమార్ , డా.రామ్ కిషోర్ , డా ? నవ్య , డా.నిరూప నర్సింగ్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.ఇదే తరహా శస్త్రచికిత్సను ఇదే వైద్య బృందం మరొకరికి కూడా ఇదే రోజు సాయంత్రం విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ వైద్య బృందానికి జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా లావణ్య కుమారి ప్రత్యేక అభినందనలను తెలిపారు .

## వాడపల్లి వెంకన్న హుండి లెక్కింపు





**వెంకన్న ఆదాయం 1,08,34,107 రూపాయులు**

**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 6:** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చందన వెంకటేశ్వర స్వామి కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కలియుగ దైవంగా విరజిల్లుతున్న వెంకన్న ఆలయంలో బుధవారం హుండి లెక్కింపు దేవాదయ అధికారులసమక్షంలో నిర్వహించారు. కార్య నిర్వహణ అధికారి గ్రూపు 1 ఎన్.వి.ఎన్.ఎస్. వి.ప్రసాద్ రాజు,రాజోలు. బి.కిరణ్,కార్యనిర్వహణాధికారి గోపాలపురం, ఆలయ ప్రధాన హుండి 84,58,208 రూ, అన్నప్రసాదం హుండి 23,75,899రూ,14 గ్రాముల బంగారం,700 గ్రాముల వెండి పలు దేశాల విదేశీ కరెన్సీ నోట్లు వచ్చినది.స్వామి వారి ఆలయ సన్నిధి లో ఉన్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండి 3,06,490 రూపాయలు వచ్చింది. ఈ కార్యక్రమంలోఅర్చకస్వాములు, గ్రామస్థులు, పోలీసులు, శ్రీవారి సేవకులు, యూనియన్ బ్యాంక్, వేదిరేశ్వరం. కెనరా బ్యాంక్ రావులపాలెం. దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.స్వామి వారి ఆదాయం 33 రోజులకు1,08,34,107 రూపాయిలు వచ్చినట్లు ఆలయ ఉప కమిషనర్ ఎన్. ఎస్.చక్రధర్ రావు తెలిపారు.

## సూపర్ బజార్ విస్తరణకు చర్యలు



**-సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ**

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** కాకినాడలో ప్రతిష్టాత్మక సూపర్ బజార్ విస్తరణలో భాగంగా కాకినాడ రైతు బజార్లో ఉన్న స్టాల్స్ ను తిరిగి పునరుద్ధరించేందుకు, డైరీ ఫారం సెంటర్, అలాగే జగన్నాధపురంలో మరో స్టాళ్ళను తెరిచేందుకు సమావేశం నిర్ణయించినట్లు సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ తెలిపారు.బుధవారం సూపర్ బజార్ పాలకవర్గ సమావేశం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సూపర్ బజార్ ఫార్మసీ స్టోర్ వద్ద ఒక డాక్టర్ను ఉంచి తమ సహకార వినియోగదారులు ఆరోగ్య సేవ చేసేందుకు,కాకినాడ ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు శుద్ధమైన మంచినీటిని సరఫరా చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు.అలాగే మెయిన్ రోడ్ లో ఉన్న సూపర్ బజార్ సముదాయానికి దుకాణదారులు లిఫ్ట్ ఏర్పాటు చేయాలని కోరారని దాన్ని వేసేందుకు తీర్మానించామన్నారు. వ్యాపార పోటీని తట్టుకునే విధంగా లాభాలను పెంచేందుకు కృషి చేస్తానని చైర్మన్ ఆదినారాయణ తెలిపారు.ఈ సమావేశంలో సీఈవో వి శివాజీ గణేష్, వైస్ చైర్మన్ వరిపల్లి కృష్ణవేణి,డైరెక్టర్లు మన్నే నాగేశ్వరరావు,యాళ్ల పట్టాభిరామయ్య, బత్తిన పైడిరాజు, ముమ్మిడి పవన్ కుమార్, డివివి ప్రసాద్,బి బాలకృష్ణ, డివి ఆదినారాయణలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కోరుతూ యానిమేటర్లు ర్యాలీ



**కరప, పెన్ పవర్, నవంబర్ 06:** మండలంలోని యానిమేటర్లు (వీఓఏలు) సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం కరపలో ర్యాలీ నిర్వహించారు. కాలపరిమితి సర్క్యులర్ రద్దుచేస్తామని టీడీపీ ఎన్నికలముందు ఇచ్చిన హామీకి భిన్నంగా విజయనగరంలో జరిపిన ప్రెస్ మీట్ లో రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్ మూడుసంవత్సరాలకు యానిమేటర్లు(వీఓఏ)లను తొలకుంచుకునే అవకాశం ఉందని చెప్పడంతో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. మండలంలోని యానిమేటర్లు కరపమండల మహిళా సమాఖ్య భవనానికి చేరుకుని కొద్దిసేపు ధర్నాచేసి, అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల యానిమేటర్ల సంఘం ప్రతినిధులు ఎస్.పద్మావతి, ఎం.శ్రీలక్ష్మి, ఎం.లక్ష్మి, ఆర్.సత్యవతి తదితరులు మాట్లాడుతూ యానిమేటర్లపై రాజకీయ వేదింపులు, తొలగింపులు ఎక్కువయ్యాయమని మంత్రిప్రకటనలో క్రిందిస్థాయి ఉద్యోగుల తొలగింపులకు మరింత ప్రోత్సహం కల్పించబడిందని. అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టామన్నారు. బుధ,గురు, శుక్రవారాల్లో మండల కేంద్రాలలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించి ఎంపీడీఓ తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు దశలవారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని యానిమేటర్లు తెలిపారు.

## సర్వే గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి




**కరప, పెన్ పవర్, నవంబర్ 06:** ప్రభుత్వాదేశా లమేరకు భూసమస్యల పరిష్కారానిరి నిర్వహిస్తున్న రీసర్వే-గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మండల సర్వేయర్ ఎస్.రూపవతి పేర్కొన్నారు. మండలం ఆరట్లకట్టలో బుధవారం జరిగిన రీసర్వే-గ్రామసభలో ఆమె మాట్లాడారు. రైతులు తమ భూములకు సంబంధించి ఎటువంటి సమస్యలున్నా, దస్తావేజులు ప్రకారం భూవిస్తీర్ణంలో వ్యత్యాసాలున్నా. పాస్ పుస్తకాలలో మార్పులు చేర్పులున్నా, భూములు పంపకాల్లో సర్వేనంబర్ల సబ్డివిజన్లకోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెండువారాల్లో రైతుల సమక్షంలో సర్వేజరిపి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని మండల సర్వేయర్ రూపవతి తెలిపారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గాప్రసాద్, వీఆర్వో పీఎస్ హరిశ్చంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాదం క్లినికల్ ల్యాబ్ ద్వారా అత్యాధునిక పరికరాలతో మెరుగైన సేవలు



**కాకినాడ,పెన్ పవర్ నవంబర్ 6 :** అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ సేవలు మరువలేనివని. పలువురు వ్యాఖ్యానించారు. బుధవారం బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్లో బాదం సత్యనారాయణ మూర్తి,సావిత్రి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బాదం శ్రీనివాసు, లక్ష్మి దంపతులు 8 లక్షల రూపాయలు విలువైన ఫుల్లీ ఆటోమేటిక్ ఏమో హార్మోనిస్ హెచర్ మిషన్ను విరాళంగా ఇచ్చి వారే ప్రారంభించారు.ఈ సందర్భంగా బాదం శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ అత్యాధునిక పరికరంతో థైరాయిడ్, విటమిన్స్, కార్డియార్, రూబెల్లా మొదలైన రెండు వందల పదకొండు (211) రకాల రక్త పరిక్షలు చాలా వేగవంతంగా మెరుగైన ఫలితాలతో ఎక్కువ మందికి సేవలిందించ వచ్చనే ఉద్దేశ్యంతో ఈ పరికరాన్ని విరాళంగా ఇవ్వమైందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బాదం బాలకృష్ణ బాదం సుందరరావు,బాదం నాగేశ్వరరావు,బాదం సురేంద్రబాబు, డిపిఆర్ స్వామి, పైడా వెంకట నారాయణ, దంగేటి సుబ్రహ్మణ్యం,నాయుడు, అర్ వి రమణమూర్తి, ఎఎఆర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.


# యూఎన్ఓ సమావేశంలో పాల్గొన్న కాకినాడ ఎంపీ తంగెళ్ళ



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** అమెరికా లో న్యూయార్క్ నందు జరుగుతున్న 79వ ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన యువ ఎంపీలను సమితి ప్రతినిధులు ఆహ్వానిస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది జరగనున్న 79వ సమావేశాలకు భారతదేశం నుండి 9 మంది ఎంపీలను ఆహ్వానించగా, అందులో కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు అవకాశం దక్కింది, అలాగే ఐక్యరాజ్య సమితి సమావేశాల్లో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైన మొట్టమొదటి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కావడం గమనార్హం. గడిచిన ఎన్నికల్లో కాకినాడ నుండి భారీ మెజారిటీతో ఎన్నికైన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ దక్షిణ భారతదేశం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలలో పిన్న వయస్కుడు. ప్రతిష్టాత్మక ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ను కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో పాల్గొనడం గర్వంగా ఉందని, సమావేశాల్లో పాల్గొంటున్న మేధావుల సూచనలు, సలహాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రాజకీయంగా అన్ని విధాల ప్రోత్సహించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## మద్యం కాదు నిత్యావసరాల ధరలు తగ్గించాలి

- సిపిఎం డిమాండ్
- 8 నుండి ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు



**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** నవంబర్ 8వ తేదీ నుండి ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఉదయం సుందరయ్య భవన్ లో సిపిఎం జిల్లా సీనియర్ నేత దువ్వ శేష బాబ్జి విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ పాలకులు దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. జమిలి ఎన్నికల పేరుతో భారత రాజ్యాంగ మౌలిక స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలపై భారాలు వేస్తుందని విమర్శించారు. మద్యాన్ని తక్కువ ధరకు అందిస్తున్నామని గొప్పగా చెబుతున్న పాలకులు చేతనైతే బియ్యం నిత్యవసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో యువత ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గ్రూప్ 1, గ్రూప్ 2 నోటిఫికేషన్ డి.ఎస్.సి. , పోలీస్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటీవల మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ చార్జీల పేరుతో సుమారు 20 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం మోపడం, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు ప్రయత్నించడం తగదన్నారు. నగరంలో ఈ నెల 8వ తేదీ నుండి వివిధ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకొని, సమస్యలు తెలుసుకుని, కరపత్రాలు పంచుతూ క్యాంపెయిన్ నిర్వహిస్తామని,15వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, నగర కమిటీ సభ్యుడు మలక వెంకట రమణ, సిహెచ్. రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది

- సర్వసభ్య సమావేశం ఈనెల వాయిదా వెయ్యాలి
- రాజవొమ్మంగి ఏవో రత్నరాజు



**రాజవొమ్మంగి పెన్ పవర్ సెప్టెంబర్ 06:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమ్మంగి మండలంలో ప్రతినెల నిర్వహించే సర్వసభ్య సమావేశం ఈనెల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నిర్వహించడం లేదని సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్టుగా ఏ ఓరత్న రాజు తెలిపారు. సర్వసభ్య సమావేశం వాయిదా పడడంతో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ,జడ్పిటిసి వడుగుల జ్యోతి ,ఎంపీటీసీలు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.

# కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం

**- ప్రజల పక్షాన పోరాడేందుకు జగన్ మోహన్ రెడ్డి సిద్ధం...**
**- వైకాపా జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు**
**- పిఠాపురం నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి వంగా గీత విశ్వనాథ్**



**గొల్లప్రోలు/ పిఠాపురం 6 పెన్ పవర్ :**
: పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, పూర్తి సమయాన్ని వారి కోసం కేటాయిస్తామని
ప్రజల పక్షాన పోరాడేందుకు వైకాపా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని కాకినాడ జిల్లా వైకాపా అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు అన్నారు. పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం స్థానిక రాజా వారి కోట లో గల రెడ్డి రాజా కళ్యాణ మండపం నందు మాజీ ఎంపీ పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ నాడు వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో అనేక పథకాలను ప్రజలకు అందజేయడంలో కీలక పాత్ర పోషించిందని అర్హత ప్రామాణికంగా నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందించారని నేటి కూటమి ప్రభుత్వం ప్రకటించిన హామీలను ఏమాత్రం అమలు చేయకుండా గాలికి వదిలేసారని విమర్శించారు.

వైయస్సార్సీపి నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

కురసాల కన్నబాబు మాట్లాడుతూజిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ రానున్న రోజుల్లో వైసిపి తరపున అన్ని విధాలుగా మరలా ప్రజల్లో నిలిచేందుకు నాయకులు కార్యకర్తలు అందరూ సహకారంతో కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బుర్ర అను బాబు, గండేపల్లి బాబి, జిల్లా వైసిపి మహిళా అధ్యక్షురాలు వర్దినిడి సుజాత, గండేటి రాము,కోప్పన శివనాథ్, మొగలి బాబ్జి, అనాలా సుదర్శన్, జవ్వాది నాయుడు, మాదిరెడ్డి దొరబాబు, మొగలి అయ్యారావు, వైకాపా కౌన్సిలర్లు ,నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు తదితర పాల్గొన్నారు.

అత్యాచారానికి గురైన బాలిక కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేత
కార్యక్రమం అనంతరం పిఠాపురం పట్టణంలో అత్యాచారానికి గురైన మైనర్ మహిళా బాలిక కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు .పిఠాపురం కూటమి నేత భర్త చేసిన ఈ అత్యాచారం ఘటన దారుణమని వైసిపి అధిష్టానం తరపున పరిహారాన్ని అందజేశామని వంగా గీత తెలిపారు.

## ఆధునిక సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలి






**రూరల్ ఎమ్మెల్యే నానాజీ**

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** సిద్ధార్థ హాస్పిటల్ 1983 నుండి రోగులకు మెరుగైన చికిత్సలు అందిస్తున్నారని ఆధునిక సాంకేతిక పద్ధతులు అందిపుచ్చుకోవాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు(నానాజీ)అన్నారుసిద్ధార్థ హాస్పిటల్ నందు రోబోటిక్ మోకాళ్ళ మార్పిడి శస్త్రచికిత్స సేవలు బుధవారం ఆయన సిటీ ఎమ్మెల్యే కుమారుడు వనమాడి మోహన్ వర్మ తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 40 సంవత్సరాలుగా చెడ్డపేరు తెచ్చుకోకుండా రోగులకు సేవలు అందించడం ఇక్కడి వైద్యుల పనితీరుకు నిదర్శనమన్నారు. వైద్య శాస్త్రంలో వచ్చే ఆధునిక మార్పులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆర్థో నిపుణులు ప్రముఖ వైద్యులు డా.ఆదిత్య కృష్ణ ముత్తా,ముత్తా వంశీ కృష్ణ మాట్లాడుతూ మిస్సో రోబోటిక్ సిస్టమ్ పూర్తి ఆటోమేటిక్ టెక్నాలజీ చికిత్స ఉభయ గోదావరి జిల్లాల్లో ప్రప్రథమమని తెలిపారు. కీళ్ళ మార్పిడి రంగంలో రోబోటిక్ ఒక సంచలనమని అటువంటి సేవలు కాకినాడకు తెచ్చినందుకు చాలా ఆనందకరంగా ఉందని తెలిపారు. రోబోటిక్ టెక్నాలజీ వల్ల చికిత్స ఖచ్చితత్త్వం పెరుగుతుందని,అంతేకాక మానవ తప్పిదం తగ్గుతుందని తెలిపారు. ఈ రోబోటిక్ విధానం వల్ల కండకోత తక్కువగా ఉంటుందని దానివల్ల నొప్పి తక్కువగా ఉండి రికవరీ వేగంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేసారు. ఆపరేషన్ కి ముందుగా మోకాలికి సిటీ స్కాన్ చేసి, ఆ సిటీ స్కాన్ లో ఎలా ఆపరేషన్ చేయాలో సర్జన్ ప్లాన్ చేసి,ఆ ప్లాన్ ను రోబో లోకి పంపిస్తారు. ఆ ప్లాన్ ను రోబో ఖచ్చితంగా నిర్వహిస్తుందన్నారు. రోబోటిక్ యొక్క ఖచ్చితత్త్వం, సర్జరీ యొక్క నైపుణ్యానికి తోడ్పడుతుందని,అంతేగాని రోబో ఆపరేషన్లో సర్జన్ సేవలు తప్పనిసరిగా ఉంటాయని అన్నారు. కాకినాడ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రోబోటిక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని,ఇటువంటి రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జరీ కోసం హైదరాబాద్,విజయవాడ వంటి ప్రదేశాలకు వెళ్ళనవసరం లేదని తెలియచెప్పారు. డా.ఐ. వి.రావు, డా.ఆర్వీ. రమణా రావు తదితర వైద్యులు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో హాస్పిటల్ వ్యవస్థాపకులు డా.ముత్తా వెంకటేష్, డా.శశికళ, డా.ఆదిత్య కృష్ణ, డా.వంశీ కృష్ణ, డా.అగర్వాల్,మల్లిపూడి వీరు,అమన్ జైన్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి అభివృద్ధికి కృషి చేయాలి-వేణుగోపాలకృష్ణ



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 6:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని మాజీ మంత్రి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెల్లు బోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం గోపాలపురం లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. మాజీ హోంమంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ తానేటి వనిత అధ్యక్షతనజరిగిన సమావేశంలో వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. నాయకులు కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఐక్యత పార్టీ అభివృద్ధికి కారణం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా స్థానిక నాయకులు ఇళ్ల భాస్కరరావు, పి నాగరాజు, వెలగా శ్రీరామమూర్తి, కూసం రామ్మోహన్ రెడ్డి, పిన్నమనేని చిన్నబాబు,ఎస్ కే వల్లి, దుగ్గిరాల రమేష్, వంగా మురళి,సాలి వేణు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ నాడు దీపాలు వెలిగిస్తూ

**చీర కొంగు అంటుకోవడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు**

**కుటుంబ సభ్యులు జట్టంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా**

**ఈరోజు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందిందని**

**జడ్డంగి ఎస్సై చిన్న బాబు తెలిపారు**



**రాజవొమ్మంగి, పెన్ పవర్ సెప్టెంబర్ 6 :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోని వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి( 55) కాకినాడ జిజిహెచ్ లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు తెలిపారు. దీపావళి రోజున సరస్వతి కి ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకోవడంతో శరీరం అంతాగాయాలు అయ్యాయి. వైద్య నిమిత్తం జడ్డింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జి జిహెచ్ కు రిఫర్ చేశారు. మంగళవారంసరస్వతి వైద్యం పొందుతు మృతి చెందడం జరిగిందన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం-రాజారావు



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 6:** రైతుల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి బి రాజారావు కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని వేళ్ళ చింతల గూడెం, భీమోలు గ్రామాలలో మంగళవారం నిర్వహించారు. భీములు గ్రామ సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారావు మాట్లాడారు. రైతులకు సబ్సిడి పై ఎరువులు, విత్తనాలు, బిందు సేద్యానికి సంబంధించిన గొట్టాలు అందిస్తుంది అన్నారు. అలాగే రైతుల పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్మి గిట్టుబాటు ధర పొందాలని హితవు పలికారు. తేమ శాతాన్ని ఏ విధంగా కొలవాలి అనే విషయాన్ని రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన విస్తరణాధికారి వివేక్, ఏ ఏ లు సిసిలి, దివ్య,సత్య కృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హెవీ డ్రైవింగ్ ట్రైనీలకు సర్టిఫికెట్లు అందించిన డి. శ్రీనివాసరావు.




**అమలాపురం టౌన్ పెన్ పవర్ నవంబర్ 6:** ఏపీఎస్ఆర్టీసీ డిపోలో నిర్వహించుచున్న హెవీ డ్రైవింగ్ స్కూల్ నందు తొమ్మిదో బ్యాచ్ లో 16 మంది అభ్యర్థులతో 32 రోజులు శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా అమలాపురం డిపో నందు సర్టిఫికెట్ ల ప్రధాన కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు కార్యక్రమానికి డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ అధికారి. డి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు అయన చేతుల మీదుగా అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ సందర్భంగా డిపో మేనేజర్ సి హెచ్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ శిక్షణ కళాశాల నందు డ్రైవర్లకు ప్రాక్టికల్ శిక్షణతో పాటు బస్సు మెయింటినెన్స్ విషయము పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అతి త్వరలో పదవ బ్యాచ్

శిక్షణా తరగతులు ప్రారంభమవుతాయని ఆసక్తి గల అభ్యర్థులు డ్రైవింగ్ ఇంస్ట్రక్టర్ ఎండి రజాక్ ను 7382909588 సంప్ర దించాలని తెలియజేశారు.


# జల ఉత్సవ్ విజయవంతం చేయండి-ఎంపీడీవో రామకృష్ణ





**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 6:** ఈనెల 6 నుండి 20వ తేదీ వరకు నిర్వహించనున్న జల ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో పి జి రామకృష్ణ సూచించారు .బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జల ఉత్సవ కార్యక్రమం నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అదే సరే మేరకు జల ఉత్సవ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ప్రతి గ్రామంలో కార్యక్రమం విజయవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. భూగర్భ జలాల పెంపుదల, త్రాగునీటి వసతుల శుభ్రపరచుట, నీటి నిలువల గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా నీటి విలువ తెలియజేస్తూ గ్రామంలో మండల స్థాయి అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు .ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విశ్వనాథ్ ,ఉపాధి హామీ ఎపిఓ ప్రకాష్, పంచాయతీరాజ్ విస్తరణ అధికారి నర్సింగరావు, వివిధ శాఖల ఇంజనీర్లు ,ఉపాధి హామీ, పంచాయతీరాజ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడుతాం :



వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,నవంబర్ 6:** కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడుతామని పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద రాజు ప్రకటించారు. పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం సాయంత్రం పార్టీ కార్యకర్తల నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ జిల్లా ప్రెసిడెంట్ ప్రసాద రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీ గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు తగిన గుర్తింపు లేదని అధినేత నుంచి అందరం గుర్తించామన్నారు. భవిష్యత్తులో అటువంటి పొరపాటు జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూతన విధానాలను రూపొందిస్తున్నారని చెప్పారు. అందులో భాగంగానే గతంలో ఉన్న కమిటీలు అన్నింటిని రద్దు చేయడం జరిగిందన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి వరకు పార్టీ పరంగా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గ ఇన్చార్జి అధ్యక్షతన సమన్వయ కమిటీ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇందులో ఆ నియోజకవర్గంలోని జడ్పిటిసిలు, ఎంపీపీలు, గతంలో ముఖ్యమైన పదవులు చేసిన వారు, పార్టీ పరంగా ప్రముఖులు ఇలా 15 నుంచి 20 మందితో నియోజకవర్గ సమన్వయ కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇకనుంచి పార్టీ పదవులు కానీ, ప్రజల పక్షాన పోరాటాలు గానీ ఈ సమన్వయ కమిటీల్లో చర్చించి సమిష్టిగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. పార్టీలో ఎవరైనా సరే తమ వ్యక్తిగత ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా ఇన్చార్జి నాయకత్వంలో కలిసి పని చేయాల్సిందేనని ప్రసాద్ రాజు హెచ్చరించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమేనన్నారు. ఇక్కడ కొట్టు 7 సార్లు పోటీ చేసి రెండుసార్లు గెలిస్తే, తాను ఆరుసార్లు పోటీ చేసి రెండు సార్లు గెలిచానన్నారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం ప్రజల పక్షాన పని చేసిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ప్రతి క్షణం పేదల కోసమే ఆలోచించడంతో పార్టీ కార్యకర్తలు నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవమేనని అంగీకరించారు. భవిష్యత్తులో అటువంటి పొరపాటు జరగదని, కష్టపడిన కార్యకర్తలకు కచ్చితంగా తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అధికార పార్టీ వేధింపులకు, కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని వారి వెన్నంటి నడుస్తుందని ప్రకటించారు. ఎన్నో ఆశలతో ఐదు నెలల క్రితం కూటమికి ఓటు వేసిన ప్రజలే నేడు ఎందుకు వేసామా అని బాధపడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఓటు వేసిన వారంతా నేడు పశ్చాత్తాపానికి గురవుతున్నారన్నారు. వైసీపీకి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఈ ఐదు నెలల్లో రైతు భరోసా, అమ్మ ఒడి పథకాల ద్వారా తమ ఖాతాలో డబ్బులు పడేవని ప్రజలు బహిరంగంగానే చెప్తున్నారని తెలిపారు. హోంమంత్రి వంగలపూడి అనిత పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలని ప్రసాద్ రాజు డిమాండ్ చేశారు. పవన్ వ్యాఖ్యల మేరకు అనితను హోం మంత్రి పదవి నుంచి తప్పిస్తున్నారా లేదా అనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించాలన్నారు. ప్రజల మీద ఒక్క రూపాయి విద్యుత్ చార్జీల భారం వేయమని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు కరెంటు చార్జీలు పెంచి 15 వేల కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని రాష్ట్ర ప్రజల మీద వేసింది అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతామని ప్రసాద్ రాజు ప్రకటించారు. మాజీ డిప్యూటీ సీఎం, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఐదు నెలల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని విమర్శించారు. పార్టీ పునర్నిర్మాణానికి, బలోపేతానికి అందరూ కలిసి రావాలని ఆయన కోరారు. కార్యకర్తల అభిప్రాయాలను గౌరవించి సమన్వయంతో సమాయత్తమవుదామని ప్రకటించారు. నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఉమా బాల మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుని ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముప్పిడి సంపత్ కుమార్, సీనియర్ నాయకులు కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, చెన్నా జనార్దన్ రావు, కైగాల శ్రీనివాస్ రావు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీలు కట్టా రంగబాబు, సూర్పని రామకృష్ణ, మండల మహిళా ప్రెసిడెంట్ నూనె రాధ, టౌన్ మహిళా ప్రెసిడెంట్ బోనం విజయనిర్మల, దింతకుర్తి లీలావతి, పచ్చమట్ల సావిత్రి, చోడగిరి చినబాబు, రామన్నగూడెం సర్పంచ్ చింతా వెంకట్రావు, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, పొట్ల ఏడుకొండలు, బండారు నాగు, గుండుమోగుల సాంబయ్య, పరిమి తులసీదాస్, వెలిశెట్టి నరేంద్ర కుమార్, బొద్దాని శ్రీనివాస్, మానికొండ వెంకటేశ్వరరావు, గార్లపాటి వీరకుమార్, ఇంకా పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందజేత



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 6:** మండలంలోని కొండ్రుప్రోలు గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సహాయాన్ని అందజేశారు. నగదు ఆహార పదార్థాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మారం వెంకటేశ్వరరావు, పాలూరి వెంకటేశ్వరరావు, రమేష్, ఎంద్రపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీ కొని యువకుడు మృతి





**కాట్రేనికోన పెన్ పవర్ నవంబర్ 6:** చెయ్యేరు హైస్కూల్ వద్ద బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో పోర పొన్నాడ గట్టుకు చెందిన పాలెపు అంజి(20) అక్కడికక్కడే మృతి చెందాడు.అమలాపురం రొయ్యలు కంపెనీలో పనిచేస్తున్న అంజి తన బంధువుతో కలిపి ఇంటికి వెళుతుండగా చెయ్యేరు హై స్కూల్ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# జిల్లాలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీలు. తాడి సురేష్

గోడపత్రికను ఆవిష్కరించిన ఎంపీ హరీష్ మాధుర్.



**అమలాపురం టౌన్ ,పెన్ పవర్, నవంబర్ 6:** ఈనెల 10వ తేదీన డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం లోని కిమ్స్ వైద్య కళాశాల వేదికగా ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకట సురేష్ తెలిపారు

ఈ టోర్నమెంట్ నిర్వహణ పనులకు సంబంధించి బుధవారం ఉదయం దొమ్మేటి వారి వీధిలోని జిల్లా స్థాయి చెస్ అసోసియేషన్ కార్యాలయంలో చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కవురు జగదీష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి కవురు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా 5 లక్షల రూపాయల నగదు బహుమతులతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్నారని..ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

అండర్ -7నుంచి అండర్ 15 వరకు విభాగాల వారీగా బాలురు, బాలికలతో పాటుగా ఓపెన్ కేటగిరిలలో పెద్దవారికి సైతం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చెస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 8వ తేదిన సాయంత్రం 6 గంటలవరకు ఆటలో పాల్గొదాల్చిన క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని.. మరిన్ని వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ యాప్ చెస్ ఓఆర్ జి వెబ్ సైట్ లో సంప్రదించాలని కోరారు.

ఈ చెస్ టోర్నమెంట్కు సంబంధించి అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బుధవారం పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకట సురేష్, వైస్ ప్రెసిడెంట్ కొత్తలంక సుధీర్, ట్రెజరర్ పరమట సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ సభ్యులు ముసిని మురళీధర్, . పాల్గొన్నారు.

# అమలాపురంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయి చెస్ పోటీలు:



**అమలాపురం పెన్ పవర్ నవంబర్ 6:** ఈనెల 10వ తేదీన డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురం లోని కిమ్స్ వైద్య కళాశాల వేదికగా ప్రతిష్టాత్మక రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు

డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకట సురేష్ తెలిపారు.

ఈ టోర్నమెంట్ నిర్వహణ పనులకు సంబంధించి బుధవారం ఉదయం దొమ్మేటి వారి వీధిలోని జిల్లా స్థాయి చెస్ అసోసియేషన్ కార్యాలయంలో చెస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కవురు జగదీష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్, రాష్ట్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి కవురు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా 5 లక్షల రూపాయల నగదు బహుమతులతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్నారని..ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు.

అండర్ -7నుంచి అండర్ 15 వరకు విభాగాల వారీగా బాలురు, బాలికలతో పాటుగా ఓపెన్ కేటగిరిలలో పెద్దవారికి సైతం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చెస్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 8వ తేదిన సాయంత్రం 6 గంటలవరకు ఆటలో పాల్గొదాల్చిన క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని.. మరిన్ని వివరాలకు డబ్ల్యూ డబ్ల్యూ యాప్ చెస్ ఓఆర్ జి వెబ్ సైట్ లో సంప్రదించాలని కోరారు.

ఈ చెస్ టోర్నమెంట్కు సంబంధించి అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్ బుధవారం పోస్టర్ ఆవిష్కరించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడి వెంకట సురేష్, వైస్ ప్రెసిడెంట్ కొత్తలంక సుధీర్, ట్రెజరర్ పరమట సుబ్రహ్మణ్యం, అసోసియేషన్ సభ్యులు ముసిని మురళీధర్, . పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 6:** అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దామని ఐఎఫ్టియు నాయకులు దానవరప్రసాద్ అన్నారు. శేషమహల్ సెంటర్లో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమరవీరులు తమ జీవితాలను ఈ సమాజ మార్పు కోసం, నూతన సమాజం కోసం, త్యాగాలు చేశారన్నారు. వారు కన్న కలలను నిజం చేయాలంటే వారి ఆశయాలను పునికి పుచ్చుకొని వారి మార్గంలో నడిచి ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు బలమైన ఉద్యమాలను నిర్వహించాలని కోరారు. కార్మిక వర్గం రక్తం చిందించి సాధించుకున్న హక్కులను కేంద్రంలో ఉన్న మోడీ, అమిత్ షా ప్రభుత్వాలు కాలరాస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలు గాలికి వదిలేసిందన్నారు, ఉచిత ఇసుక ఇస్తానన్న మాట అమలులో చూపించడం లేదన్నారు. విద్యుత్ చార్జీలు పెంచడం నిలుపుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, ప్రసాద్ కుమార్, అశ్విన్ భాష, రాము, శ్రీను ,వెంకటపతి రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ బ్రోచర్ విడుదల చేసిన.బుచ్చిబాబు





**ముమ్మిడివరం/ఐ.పోలవరం పెన్ పవర్ నవంబర్ 6:** డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చిలకాయ చెరువు లో జరుగు రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బ్రోచర్ ను యం.ఎల్.ఏ దాట్ల బుచ్చిబాబు ఆవిష్కరించారు. ఈ నెల 24, 25 తేదీలలో జరుగు ఈ పోటీలను రాష్ట్ర వాలీబాల్ క్రీడాకారుడు మోర్త ప్రతిష్ట ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల సాయి,కాట్రేనికోన మండలం తెలుగు దేశం పార్టీ నాయకులు వెంట్రు సుధీర్,గెద్దనాపల్లి సర్పంచ్ దంతులూరి కృష్ణంరాజు,దండు వాసు రాజు, కంచర్ల కృష్ణ, కాశి జ్యోతి బాబు, బీమవరపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కాకినాడలోని చికిత్స పొందుతూ మహిళ మృతి

- జడ్డంగి ఎస్సై చిన్న బాబు



రాజవొమ్మంగి, పెన్ పవర్ సెప్టెంబర్ 6 : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోని వాతంగి గ్రామానికి చెందిన గుర్రపల్లి సరస్వతి( 55) కాకినాడ జిజిహెచ్ లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు జడ్డంగి ఎస్ ఐ చిన్న బాబు తెలిపారు. దీపావళి రోజున సరస్వతి కి ప్రమాదవశాత్తు చీరకు దీపం అంటుకోవడంతో శరీరం అంతాగాయాలు అయ్యాయి. వైద్య నిమిత్తం జడ్డింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడ జి జిహెచ్ కు రిఫర్ చేశారు. మంగళవారంసరస్వతి వైద్యం పొందుతు మృతి చెందడం జరిగిందన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉంది

- తాహసిల్దార్ శ్రీనివాసరావు

**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 6:** తూర్పు పశ్చిమగోదావరి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) అమలులో ఉందని తాహసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్ రావు తెలిపారు. సాధారణ ఎన్నికల సమయంలో ఉన్న ప్రవర్తన నియమావళి ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో నియమ నిబంధనలు వర్తిస్తాయన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలకు మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయ నాయకులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## ఫ్యామిలీ డాక్టర్ తో రోగులకు మెరుగైన సేవలు

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దుర్గారావు దొర



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 06:** ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లోనే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దుర్గారావు దొర అన్నారు. ఆలమూరు మండలంలోని గుమ్మిలేరు గ్రామంలో చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ సువర్చల దేవి, డాక్టర్ మల్లికార్జున రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలను ఆయన బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆయనను ముందుగా గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు పూల మొక్కతో సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ స్థాయిలోని రోగులకు వైద్య సేవలను అందించడంతో పాటు కదలలేని వారికి ఇంటికి వెళ్లి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. మధుమేహం, బీపీ వంటి రోగులు ప్రతినెలా గ్రామాల్లోనే పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు పొందుతున్నారని చెప్పారు. రోగులకు వైద్యసిబ్బంది సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని సూచించారు. అలాగే పిహెచ్సి పరిధిలో అధిక శాతం డెలివరీలు నమోదయ్యేటట్లు సహకరించాలన్నారు. అనంతరం గ్రామంలోని ఆరోగ్య కేంద్రంలో ఉన్న రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ జ్యోతి కుమార్, ఎమ్మెల్హెచ్పి జాస్మిన్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలి





**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 6:** మండల పరిధిలోని సలపాక గ్రామంలో ఇటీవల జరిగిన దారుణ హత్యల నేపథ్యంలో కుటుంబ పెద్దలను కోల్పోయి, జీవనాధారం లేక అలమటిస్తున్న బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ అన్నారు. హత్యకు గురైన బత్తుల చెన్నయ్య, బత్తుల రమేష్, బత్తుల రాజు భార్య, పిల్లలను బుధవారం సెలపాక గ్రామంలో పెల్లి సూర్య ప్రకాష్, మరికొంతమంది దళిత నేతలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెడ్బుక్ రాజ్యాంగ ం నడుస్తోందన్నారు. ప్రతిచోట గొడవలు అల్లర్లు పెరిగిపోయాయని గుర్తు చేశారు. ఓటమి ప్రభుత్వంలో లాండ్ ఆర్డర్ పూర్తిగా గాడి తప్పిందన్నారు. పొట్టకూటి కోసం తమ పిల్లలను పోషించుకునేందుకు విదేశాలకు వలస వెళ్లారని పేర్కొన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తులపై వ్యక్తిగత గొడవలతో పరస్పర దాడులకు దిగుతున్నారని వ్యాఖ్యానించారు. దీపావళి పండుగ రోజున జరిగిన ఘటనలో వారి కుటుంబాలను పోషించే భర్తలను కోల్పోయి, కుటుంబ సభ్యులంతా వీధిన పడ్డారన్నారు. వీధినపడ్డ ఆ కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్గ్రేసియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆ కుటుంబాలలోని ముగ్గురు మహిళలకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని ఆయన కోరారు. బాధిత కుటుంబాలకు మేము అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సూర్య ప్రకాష్ వెంట, జడ్పీటీసీ వన్ వెంకట సుబ్బారావు, సెలపాక ఎంపీటీసీ దడాల రమేష్, సర్పంచ్ పోతుల గణరాజు, డాక్టర్ సత్య శ్రీ రామ్ రెడ్డి, మాత మురళి, మాత మోకారావు,జొన్నకూటి వెంకటేశ్వరరావు, గుదే శ్రీనివాస్, నున్న లక్ష్మణరావు, నున్న రాధాకృష్ణ టేకుమూడీ నాగుగరగ అచ్చిబాబు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# భూ దందాలపై విచారణ చేయాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 6:** పట్టణం, చుట్టుపక్కల గ్రామాలను ఆనుకొని ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు భూములపై రియల్ ఎస్టేట్ మాఫియాను అరికట్టాలని బి కే యం యు పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ అధికారి కతీబ్ కౌసర్ భానో ను సంఘం జిల్లా కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్లమిల్లి ఫణి శ్రీనివాసరెడ్డి ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణం, పెద్ద తాడేపల్లి, పడాల, కుంచనపల్లి, ప్రత్తిపాడు, పెంటపాడు,జట్లపాలెం,తాళ్ల ముదునూరుపాడు,దర్శిపర్రు, జువ్వలపాలెం, ఆరుగొలను గ్రామాలను ఆనుకొని ఉన్న పుంత పోరంబోకు భూములు ,కాళ్లదారి, బండి దారి, పంట బోదులు, కుంటలు, ప్రభుత్వ చెరువులు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ చెరువులు,ప్రైవేటు భూముల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతోందని తెలిపారు. ప్రజా ప్రతినిధులను మననం చేసుకుంటూ,పాలకుల అండదండలతో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ అనుమతులు లేకుండా అక్రమ లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని మండిపడ్డారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే కాకుండా,అమాయక ప్రజలకు మాయమాటలు చెప్పి స్థలాలు విక్రయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనధికార లేఅవుట్లలో స్థలాలు కొనుగోలు చేసుకున్నవారు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు .భూ బదలాయింపు చేయకుండానే పంట భూములు పూడ్చేస్తున్నారని చెప్పారు. మైనింగ్ అనుమతులు లేకుండానే గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా తవ్విన గ్రావెల్ ను వాటిని పూడ్చేందుకు వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు.ఏ అధికారి అటువైపు కన్నెత్తి చూడదని పరిస్థితి నెలకొందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న ఎయిర్ పోర్ట్ భూములను కూడా భూ బకాసురుల, భూదందా మాఫియా ముసుగులో క్రయవిక్రయాలకు గురవుతున్నాయి ఆయన తెలిపారు. ఈ అక్రమ లే-అవుట్ల ఏర్పాటుకు రెవెన్యూ సిబ్బంది నుంచి మునిసిపల్ యంత్రాంగం వారి సహకారంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగుతుందని ఆయన అన్నారు.దీనిపై మేజిస్ట్రేట్ తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర ఆధ్వర్యంలో చైల్డ్ హెల్త్ 2కె రన్/వాక్




### గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ నవంబర్ 6 :** భారత దేశంలో ప్రతీ ఏటా 50 వేలమందికి పైగా చిన్నారులు ప్రాణాంతక క్యాన్సర్ బారిన పడుతున్నారని, చాలామందికి క్యాన్సర్ యొక్క తీవ్రత, సరైన అవగాహన లేకపోవడంతో ఎంతోమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. చిన్నారుల్లో క్యాన్సర్ పై అవగాహన కల్పించే లక్ష్యంతో కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర "చైల్డ్ హెల్త్ 2కె రన్/వాక్" పేరుతో నిర్వహించినున్న చైల్డ్ హుడ్ క్యాన్సర్ కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన గోడ పత్రికను బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ చిన్నారులు క్యాన్సర్ వ్యాదిపై అవగాహన కల్పించేందుకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 10న ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిన్నారుల ఆరోగ్యం పట్ల, క్యాన్సర్ పై అవగాహన పెంచేందుకు ఈ రకమైన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రజారోగ్యం, శ్రేయస్సు కోసం ఇటువంటి కార్యక్రమాలు ఉపయుక్తమని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ లయన్స్ క్లబ్ సహస్ర తరపున కృషి చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ రేవంత్ కొప్పిశెట్టి, ట్రెజరర్ శ్రీకృష్ణ పురాణపండ, మణికంఠ, రేవంత్ రాజ్, సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న, మోనికా, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 6:** జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ లో కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు జగంపేట సీఐ వైఆర్కే శ్రీనివాస్ కౌన్సిలింగ్ ఇచ్చారు. జగ్గంపేట బస్ స్టాండ్ లో కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు ప్రతిరోజు సాయంత్రం కాలేజీ ముగిసిన తర్వాత వారి యొక్క స్వగ్రామం వెళ్లేందుకు జగ్గంపేట ఆర్టీసీ కాంప్లెక్స్ కు వచ్చి వారిలో కొంతమంది వారి యొక్క గమ్యస్థానాలకు చేర్చే బస్సులు వచ్చిన ఎక్కకుండా గంటల తరబడి కాంప్లెక్స్ లో నిల్చుని స్నేహితులతో ముచ్చట్లు పెడుతున్నారనే సమాచారం వచ్చిందన్నారు. కాంప్లెక్స్ లోపల మరియు బయట ఆవరణ మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి యొక్క మానిటరింగ్ జగ్గంపేట పోలీస్ స్టేషన్లో అబ్జర్వేషన్ జరుగుతుందని తెలిపారు. నేటి నుంచి పోలీస్ నిబంధనలు ఉల్లంఘించి బస్సు ఎక్కకుండా కబుర్లు చెబుతూ కూర్చుంటే వారిని సీసీ కెమెరా ద్వారా గుర్తించి వారి యొక్క తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున ప్రతి ఒక్కరూ మీయొక్క కాలేజీ ముగిసిన వెంటనే ఆర్టీసీ కాంప్లెక్స్ కి వచ్చిన వెంటనే నేరుగా బస్సు ఎక్కి మీ యొక్క గమ్యస్థానాలకు వెళ్లాలని సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ విద్యార్థినీ, విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. యువత ప్రక్కతోవ పట్టకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## కారు లో చెలరిగిన మంటలు.. అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది.



**మండపేట. పెన్ పవర్.నవంబర్ 6:** మండపేట వల్లూరి వారి వీధి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద పార్కింగ్ స్థలం లో వున్న కారు నుండి మంటలు అంటుకున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన చెందారు . ఫైర్ సిబ్బంది కి సమాచారం ఇచ్చారు. వెంటనే చేరుకున్న వారు మంటలు అదుపుచేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం కు సంబందించిన స్థలం లో వున్న %ూూ%05 6655 నెంబరు గల కారు లో ఈ ప్రమాదం సంభవించింది. ఆగివున్న కారు కు ఎవరైనా నిప్పు పెట్టరా... అనే వదంతులు వ్యాపించాయి. మచర మెట్ల కు చెందిన శీలం ప్రసాద్ కు చెందిన కారు గా గుర్తించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ల్లో. మెరుగైన సదుపాయాలు కల్పించాలి.




**మండపేట.పెన్ పవర్. నవంబర్ 6:** మండపేట నియోజకవర్గం లోని ప్రభుత్వ ఆసుపత్రి ల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ళ సూచనల మేరకు డి.ఎం అండ్ హెచ్.ఒ జి.దుర్గారావు దొర బుధవారం మండపేట లో పర్యటించారు. మండపేట పట్టణంలో గొల్లపుంతలో ఉన్న అర్బబ్ హెల్త్ సెంటర్ రాయవరం పి.హెచ్.సి లను డి.ఎం అండ్ హెచ్.ఒ పరిశీలించారు. మండపేట ఎం.పి.డి.ఒ ఆఫీస్ ప్రక్కన గల అర్బన్ హెల్త్ సెంటర్ ను ఎమ్మెల్యే వేగుళ్ళతో కలసి పరిశీలించారు. ఈ సంధర్భంగా అక్కడి సమస్యలు వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ చుట్టూ పరిసరాలు, మందులు, సిబ్బంది కొరతపై ఆరాతీశారు. ఎ.ఎన్.ఎం లు కొరత ఉందని అక్కడి వైద్యులు తెలపటంతో మున్సిపల్ కమీషనర్ టివి రంగారావు తో మాట్లాడి సిబ్బంది కొరత లేకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు. వచ్చిన పేషెంట్ లకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని వైద్యులకు సూచించారు.

## రాంకీ ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో రైతులకు సేంద్రియ ఎరవులు పంపిణీ

**పరవాడ (పెన్ పవర్ )నవంబర్ 6:** మండలం, నాయుడుపాలెం గ్రామంలో 97 మంది రైతులతో 100 ఎకరాలలో రామ్ కీ ఫౌండేషన్ ప్రయోగాత్మకంగా చేపడుతున్న సేంద్రీయ వ్యవసాయ ప్రాజెక్టులో భాగంగా సుమారు రెండు లక్షల రూపాయల విలువైన సేంద్రియ ఎరువులను బుధవారం అందజేయడం జరిగినది. పారిశ్రామికీకరణ కారణంగా రోజురోజుకు పర్యావరణంలో పెను మార్పులు సంభవించి మనం తినే ఆహార పదార్థాలు కూడా తీవ్రంగా కలుషితం అయి మానవ ఆరోగ్యం పై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ప్రస్తుతం రామ్ కి ఫౌండేషన్ వారు అందజేస్తున్న ఫసల్ అమృత్ ఎరువు ద్వారా 40 % తక్కువ నీటితో 30% తక్కువ ఎరువుతో 30 % అధిక దిగుబడి పొంది రైతు ఆదాయం పెరగడానికి అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సీతారామయ్య మాట్లాడుతూ రామ్ కీ ఫౌండేషన్ 97 మంది సన్నా, చిన్నా కారు రైతులకు సేంద్రియ ఎరువుల అందజేయడం సంతోషంగా ఉందన్నారు , ఇటువంటి కార్యక్రమాలు మా గ్రామంలో చేసినందుకు రాంకీ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రి సస్టైనబులిటీ హెచ్ ఆర్ బాలాజీ , రామ్ కి ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్, మహిళా కోఆర్డినేటర్ రాజేశ్వరి, సర్పంచ్ వరలక్ష్మి, గ్రామ పెద్దలు సీతారామయ్య, శ్రీరామమూర్తి, ఉప సర్పంచ్ ఆర్ ముత్యాలు, వార్డు మెంబర్ మహాలక్ష్మి, రమాదేవి , గంగరాజు,సన్ని గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దళారులు చేతల్లో మోసపోవద్దు.

### ధాన్యం కేంద్రాల్లో అమ్మండి.

### జెడ్ మేడ పాడు లో కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**మండపేట.పెన్ పవర్.నవంబర్ 6:** ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని దళారులు, మధ్యవర్తులకు అమ్ముకొని మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీసం మద్దతు ధరలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ రైతులకు పిలుపునిచ్చారు. మండపేట మండల పరిధి లోని ద్వారపూడి- 3 (జెడ్ మేడపాడు) రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా బుధవారం నుండి జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. 2024- 25 ఖరీఫ్ ధాన్యం కొను గోలులో విధి విధానాల మేరకు రైతులకు కొనుగోలు సమయంలో ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుం డా తగిన సహకారం అంది స్తామని తెలిపారు. రైతు తనకు నచ్చిన మిల్లును ఎంచుకునే అవకాశం ప్రస్తుత సీజన్ లో కల్పించామన్నారు. రైతుకు రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నమన్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన రైతులు నష్టపో కూడదనే లక్ష్యంతో ధాన్యం సేకరణలో నాణ్యత ప్రమాణాలకు లోబడి వున్న ధాన్యానికి కనీస మద్దతు ధర ఇస్తున్నామన్నారు. డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా 370 ధాన్య%శీ% కొనుగోలు కేంద్రాలను రైతు సేవ కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోనే సంచులను, హమాలిలను, రవాణా వాహనాలను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందన్నారు. వీటిని రైతులే సమకూర్చుకుంటే అందుక య్యే వ్యయాన్ని కూడా ప్రభుత్వమే నేరుగా రైతు ఖాతాల లో జమ చేస్తుందన్నారు. ఖరీఫ్ 2024-25 కనీస మద్దతు ధర కింద సాధారణ రకం క్వింటా దాన్యం రూ. 2300లు, 75 కేజీల ధా న్యానికి రూ.1725లు. గ్రేడ్ ఏ రకం క్వింటా ధాన్యానికి రూ.2320లు, 75 కేజీల ధాన్యానికి రూ.1740 లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.ధాన్యం కొనుగోలు చేసే సమయం లో ప్రతి దశలోను రైతులు తమ మొబైల్ కి సందేశం పంపించడంతో పాటు ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించదలచిన తేది, సమయంతో వున్న కూపన్ రైతుకు అందిస్తామన్నారు. నిర్దేశించిన తేదిన సాంకేతిక నిపుణుడు రైతు కల్లం వద్దకు వచ్చి ధాన్యం నమూనాలను సేకరించి నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను విశ్లేషిస్తారాన్నారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్నట్లయితే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన రైతు,నామిని నుంచి బయోమెట్రిక్ వేలి ముద్రలు తీసుకుంటమన్నారు. ధాన్యం వివరాలతో రశీదు రైతుకు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ వివ రలు అన్ని సమాచారం రూపంలో రైతు చరవాణికి సందేశం పంపిస్తామని చెప్పారు.సేకరించిన ధాన్యాన్ని రైతు కోరిన రైస్ మిల్లుకు జీపీఎస్ తో వాహనాలలో రవాణా చేస్తారని పేర్కొన్నారు. సేకరించిన ధాన్యం వివరాలు ఆన్లైన్లో నేరుగా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి వెళతాయని చెప్పారు. అక్కడ నుంచే రైతు ఆధార్ కు లింక్ అయిన బ్యాంకు ఖాతా కు నేరుగా 48 గంటలలో సొమ్ము జమ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, ఆర్డిఓ దేవరకొండ అఖిల, జిల్లా వ్యవసాయ అధికారి.వి బోసుబాబు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, జిల్లా రవాణా అధికారి డి శ్రీనివాసరావు డీఎస్ఓ ఉదయభాస్కర్, మార్కెటింగ్ శాఖ ఏడి కె విశా లాక్షి, జిల్లా సహకార అధికారి మురళీ కృష్ణ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, స్థానిక సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ-జిల్లా కలెక్టర్ ప్రశాంతి



**తాళ్ళపూడి, పెన్ పవర్, నవంబర్ 6:**ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఉత్తర్వులు జారీ చేసిన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. తూర్పుగోదావరి జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా కన్వీనర్, రాష్ట్ర కార్యదర్శి, ఎం.శ్రీరామమూర్తి, ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కె.పార్థసారధిలు జిల్లా కలెక్టర్ ప్రశాంతిని కలిసి ప్రైవేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ 50 శాతం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల కోరడం జరిగింది. జర్నలిస్టుల వినతిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రశాంతి బుధవారం ఇందుకు సంబంధించిన సర్కులర్ జారీ చేశారు. 2024-2025 విద్యా సంవత్సరంలో ఈ ఉత్తర్వులు అమలయ్యేలా జిల్లా పాఠశాల విద్యాధికారి, డిప్యూటీ విద్యాధికారులు, ఆఫీసర్, మండల విద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆ సర్క్యులర్ లో జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది.

# గతానికి నేటికీ మధ్య వారదులే వృద్ధులు

- వృద్ధులకు సమాజంలో గుర్తింపు, గౌరవం కల్పించాలి
- యువతరం ఈ బాధ్యతను స్వీకరించాలి
- ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం అవసరం

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం నవంబర్ 06 :**సమాజంలో వృద్ధుల ఆవశ్యకతను ప్రాధాన్య తను గుర్తించడం ఎంతో అవసరమని హెరిటేజ్ ఫౌండేషన్ ఇండియా చైర్మన్ డాక్టర్ కె.ఆర్ గంగా ధరన్ అన్నారు. హెరిటేజ్ ఫౌండేషన్ ఆర్.ఆర్. టి.సి, కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం-సాధి కారత మంత్రిత్వ శాఖ, ఏయూ జాతీయ సేవా పథకం సంయుక్తంగా బుధవారం ఉదయం బీచ్ రోడ్ లో కాళీమాత ఆలయం నుంచి వైఎంసిఏ వరకు అవగాహన నడక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా గంగాధరన్ మాట్లాడుతూ సమాజంలో వృద్ధులకు తగిన గౌరవాన్ని కల్పించడం వారికి భద్రతను ఇవ్వడం ఎంతో అవసరమని చెప్పారు. నేడు సమాజం లో వృద్ధులకు, యువతకు మధ్య కొంత దూరం ఏర్పడుతోందని ఇది ఎంత మాత్రం సరికాదన్నా రు. దేశవ్యాప్తంగా వృద్ధులు ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలకు పరిష్కారాల చూపడం, వాటికి సమాధానం ఇవ్వడం మనందరి బాధ్య తగా నిలుస్తుంది అన్నారు. సమాజంలోని అన్ని తరగతుల, అన్ని వర్గాల్లో వృద్ధులకు సరైన పోషణ, వసతి, గౌరవం కల్పించాల్సిన అవసరం ఉందని చట్టాలు సైతం స్పష్టం చేస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. సమాజంలో వృద్ధ లు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను తెలియజేస్తూ వారి ఆవశ్యకతను సమాజానికి తెలియజెప్పే విధంగా ఈ అవగాహన నడకను విశాఖలో నిర్వహిస్తున్నామని అన్నారు. గతాని కి ప్రస్తుతానికి మధ్య వారధులుగా వృద్ధులు నిలుస్తారని వారి అనుభవాన్ని, జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎంత అవసరమని చెప్పారు. ఏ.యు జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ మాట్లాడుతూ గతంలో భారత దేశంలో ఉమ్మడి కుటుంబాల సంఖ్య అధికంగా ఉండేదని,




అప్పుడు వృద్ధులకు తగిన భద్రత, గౌరవం, హోదా సైతం లభించేవని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యాంత్రిక జీవనంలో వృద్ధులకు సమాజంలో తగిన గుర్తింపు గౌరవం లభించడం లేదు అనేది వాస్తవం అన్నారు. ప్రధానంగా యువతకు వృద్ధుల పట్ల అవగాహన కల్పిస్తూ సన్నిహిత అనుబంధాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఆత్మగౌరవంతో కూడిన వృద్ధాప్యం ఎంతో అవసరమని, సంతోషకర జీవనం, ఆరోగ్యకర వృద్ధాప్యం అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధుల జనాభా పెరుగుతుండడం పెద్ద సవాలుగా మారుతోందని చెప్పారు. జీవన ప్రమాణాలు పెరగడం కూడా దీనికి కారణం అన్నారు. అదే సమయంలో యువత జనాభా తగ్గిపోవడం జరుగుతోందని చెప్పారు. ఈ వ్యత్యాసాన్ని పూడ్చడం ఎంతో అవసరమని దీని ప్రాధాన్యతను ప్రజల గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ ఫౌండేషన్ ప్రతినిధులు జాతీయ సేవా పథకం వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుర్రి దుర్గాప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన వాసుపల్లి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్ నవంబర్ 06. :**దక్షిణ పేద ప్రజలకు తానున్నానంటూ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ చెయ్యందిస్తు న్నారు. అధికారంలో లేకున్నా ఆగని సాయం దక్షిణ ప్రజలకు అండగా నిలుస్తున్నాయి. వారికి కష్టమైనా, పండగ అయినా, శుభకార్యమైన దక్షిణ ప్రజలకు ముందుగా గుర్తొచ్చేది వాసుపల్లి గణేష్ కుమార్ మాత్రమే. వారి ఆహ్వానం మేర కు కార్యక్రమానికి హాజరై భరోసాగా నిలబడుతు న్నారు. 35 వార్డులో ఇటీవల చనిపోయిన పుర్రి దుర్గాప్రసాద్ పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై ఆ కుటుంబాన్ని ఓదార్చారు. అలాగే తన వంతు సాయంగా రూ.10,000 లు అందజేశారు. అందువచ్చిన కొడుకు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. పుర్రి దుర్గాప్రసాద్ ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాత బాలరంలో అగ్నిప్రమాదం

రెండు పూరిళ్ళు దగ్ధం.. బాధిత కుటుంబాలకు సర్పంచ్ ఆర్థిక సాయం





**కొయ్యూరు,పెన్ పవర్ నవంబర్ 6:** మండలంలోని పాత బాలారంలో ఈ మంగళవారం రాత్రి జరిగిన ఓ అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన నాగులపల్లి అర్జున్, నాగులపల్లికొండబాబు కుటుంబాలకు చెందిన రెండు పూరిళ్ళు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీనితో ఇంట్లో సమస్త సామాగ్రి కాలి బూడిదవడంతో రెండు బాధిత కుటుంబీకులు కట్టుబట్టలతో మిగిలారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తోనే ఈ ప్రమాదం సంభవించినట్టు ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఇదిలా ఉండగా బాధిత కుటుంబాలను బుధవారం పరామర్శించిన స్థానిక సర్పంచ్ అప్పన అప్పలనరస తక్షణసాయంగా తనవంతుగా పదివేల రూపాయలు అందించారు. అంతేగాక ప్రభుత్వం నుండి తగు నష్టపరిహారం త్వరితగతిన మంజూరయ్యేలా తాసిల్దార్ ఎంపీడీవోలతో మాట్లాడుతానని ఆమె అన్నారు. అంతేగాక దాతల సాయంతో రెండు బాధిత కుటుంబాలకు రేకుల షెడ్ల నిర్మించడానికి తన వంతు కృషి చేస్తానని బాధిత కుటుంబీకులకు భరోసా ఇచ్చారు.

# రహదారి భద్రతపై ర్యాలీ, మానవహారం నిర్వహించిన స్వయం సహాయక సంఘాల సభ్యులు.






**పరవాడ ( పెన్ పవర్) నవంబర్ 6:** మేజర్ పంచాయతీ పరవాడ సంత బయలు వద్ద మండలంలోని స్వయం సహాయక సంఘం సభ్యులు బుధవారం రహదారి భద్రతపై ర్యాలీ మానవహారం నిర్వహించారు. వాహనదారులు విధిగా హెల్మెట్లు ధరించాలని, అతివేగం ప్రమాదకరమని, తదితర నినాదాలతో ప్రచారం నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో

సిరపురపు అప్పల నాయుడు , వెలుగు ఏపీఎం బి. రంగారావు,పంచాయతీ కార్యదర్శి మండలంలోని పొదుపు సంఘాలకు చెందిన సీసీలు, వివో ఏలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శలపాక బాధిత కుటుంబాల పరామర్శ



కాజులూరు,పెన్‌పవర్,నవంబర్6:కాజులూరు మండల పరిధిలోని శలపాక గ్రామంలో దీపావళి రోజున హత్యకు గురైన బాధిత కుటుంబ సభ్యులను బుధవారం ఉదయం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పరామర్శించారు.కుటుంబ సభ్యుల స్థితిగతులపై సత్యం ఆరా తీశారు.గ్రామంలో జరిగిన ఘటనపై స్థానిక టీడీపీ నేత డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి,గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు,మాజీ సర్పంచ్ పోతురాజు భీమారావు,నున్న లక్ష్మణరావు,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు ఆయనకు వివరించారు.ఆ హృదయ విధారక ఘటన విన్న మంత్రి తండ్రి చలించి పోయారు.జరిగిన ఘటనపై ఆయన విచారం వ్యక్తం చేశారు.ఈసందర్భంగా సంత్యం మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి ఘటన జరగడం దుర దృష్టకరం అన్నారు.మంత్రి సుభాష్ రెండు రోజుల్లో మీ గ్రామం రావడం జరుగుతుంది.అత్యవసర సమావేశాల నేపథ్యంలో మంత్రి రావడానికి వీలుపడనందున,నన్ను పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.మీరు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు.మీకు పూర్తి అండగా,ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని సత్యం భరోసా ఇచ్చారు.చదువుకున్నవారికి తప్పని సరిగా ప్రభుత్వం తరపున ఉద్యోగ,ఉపాది కల్పిండం జరుగుతుందన్నారు.మీకు ఇచ్చిన హామీలు అన్నీ మంత్రి సుభాష్ దృష్టిలో పెట్టడం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో మాటలు కాదు, చేతలతో నిరూపించడం జరుగుతుందన్నారు.బత్తుల చిన్నయ్య కుమారుడు శ్యామ్ ను ఏమి చదువుకున్నావని ఆయన అడిగి



తెలుసుకోగా, ఇంటర్ చదివినట్లు శ్యామ్ తెలిపారు.ఉద్యోగం ఇప్పించేందుకు కృషిచేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.అలాగే రాజు కుమారుడు సూర్య గల్ఫ్ లో ఉండేవాడని తల్లి వివరించగా, ఇక గల్ఫ్ ఎల్లకుండా ఇక్కడే ఉండి కుటుంబానికి అండగా ఉండాలని ఆయన సూచించారు.రాజు కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.అలాగే బత్తుల రమేష్ భార్య శ్రీవల్లికి కూడ ఏదో ఒక అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.అనంతరం చిన్నయ్య భార్య అనసూయ,రాజు భార్య సాయిలక్ష్మి,రమేష్ భార్య శ్రీవల్లి ల చేతులో ఖర్చుల నిమిత్తం ఆయన రూ.15వేలు నగదు అందజేశారు.మరలా మంత్రి సుభాష్ వస్తారని వివరించారు.అలాగే చుండ్రు వీర్రాజు చౌదరి మాట్లాడుతూ మంత్రి సుభాష్ కూటమి సభ్యులను బాధిత కుటుంబ సభ్యులను ఆర్థికంగా ఆదుకోవాలని సూచించడం జరిగిందన్నారు. మంత్రితోపాటు కూటమి నాయకులు మీకు ఆర్థికంగా సాయం అందించేందుకు ముందుకు రావడం జరుగుతుందని చౌదరి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంచుమర్తి బాబూరావు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ అంగర కృష్ణ,కూటమి నాయకులు,తదితరులు ఉన్నారు.

# హత్యలకు కారణం..మనస్పర్థలే!







## ఐదుగురు ముద్దాయిలు అరెస్ట్
## రిమాండ్‌కు తరలింపు
## డిఎస్పీ కేసు వివరాలు వెల్లడి

**కాకినాడస్టాఫ్ రిపోర్టర్,పెన్‌పవర్,నవంబర్6:**దీపావళి రోజు రాత్రి గొల్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని శలపాక గ్రామంలో రెండు కుటుంబాల మధ్య చోటుచేసుకున్న మనస్పర్థల కారణమే ముగ్గురు హత్యలకు దారితీసిందని కాకినాడ డిఎస్పీ రఘువీర్ విష్ణు మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈమేరకు బుధవారం కాకినాడ రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో డిఎస్పీ విష్ణు మాట్లాడుతూ బత్తుల చిన్నయ్య,అతని కుమారుడు బత్తుల రమేష్,తమ్ముడు రాజులను,పొట్లకాయల నాగేశ్వరరావు, భార్య బేబి,ఆయన కుమారులు పొట్లకాయల సుబ్రహ్మణ్యం, పొట్లకాయల దొరబాబు,పొట్లకాయల వినోద్ ఇనుపరాడ్లు,మంచం పట్టి,కర్రలతో దాడిచేసి అతి కిరాతకంగా హత్యచేసినట్లు ఆయన మీడియాకు వివరించారు.చిన్నయ్య చిన్నతమ్ముడు బత్తుల శ్రీనును గాయపరిచినట్లు పేర్కొన్నారు.అనంతరం గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఘటన అనంతరం 5వ తేదీ సాయంత్రం ముద్దాయిలైన పొట్లకాయల నాగేశ్వరరావు, భార్య బేబి,కుమారులు సుబ్రహ్మణ్యం,దొరబాబు,వినోద్ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వివరించారు.అయితే ఈ హత్య ఘటనలో మరో వ్యక్తి పాత్ర ఉన్నట్లు బత్తుల రాజు కుమార్తె,గ్రామస్తులు పోలీసులకు తెలపడం జరిగింది.ఆరో వ్యక్తిని అరెస్టు చేయకపోవడానికి గల కారణాలు తెలపాలని మీడియా ప్రశ్నించగా,ప్రత్యక్ష సాక్షి గాయపడ్డ బత్తుల శ్రీను తెలిపిన వివరాలను పోలీసులు పరిగణలోకి తీసుకోవడం జరిగిందని డిఎస్పీ వివరించారు. ప్రస్తుతం గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ పికెట్ కొనసాగుతోందన్నారు. ముద్దాయిల వివరాలు 1.పొట్లకాయల నాగేశ్వరరావు వయసు (54)/తండ్రి సుబ్బారావు,2.పొట్లకాలయ బేబి వయసు (44)/ భర్త,నాగేశ్వరరావు, 3.పొట్లకాయల సుబ్రహ్మణ్యం వయసు (32)/తండ్రి నాగేశ్వరరావు, 4.పొట్లకాలయ దొరబాబు వయసు (29)/తండ్రి నాగేశ్వరరావు, 5.పొట్లకాయల వినోద్ వయసు (24)/తండ్రి నాగేశ్వరరావు వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారే.కాజులూరు మండల పరిధిలోని శలపాక గ్రామం,ఒకే సామాజికవర్గానికి చెందినవారు.ఇదిలా ఉంటే ఈకేసులో సంబంధం ఉన్న ఓ వ్యక్తిని తప్పించేందుకు పోలీసులు యత్నిస్తున్నారని శలపాక గ్రామస్తులు శాంతియుత ర్యాలీ పేరుతో కాకినాడ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు.అలాగే ఈ హత్యల వెనుక ఉన్న వ్యక్తులు బయటకి రావాలంటే ముద్దాయిల ఫోన్లలో కాల్ డేటా సేకరించాలంటూ బాధిత కుటుంబ సభ్యులు,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు పోలీసువారిని కోరినట్లు మీడియాకు వివరించారు.ఈ హత్యల వెనుక ఎవరి ఎవరి ప్రమేయం ఉందో పూర్తిగా పోలీసులు తెలిపాలని గ్రామస్తులు కోరుతున్నారు.రాష్ట్రంలోనే సంచలనం రేపిన ఈ ఘటనను పరిశీలిస్తే పోలీసు వ్యవస్త పనితీరుపై విశ్వాసం సన్నగిల్లుతోందని ప్రజా సంఘాల నేతలు,గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ రఘువీర్ విష్ణు,రూరల్ సీఐ చైతన్య కృష్ణ,గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తదితరులున్నారు.

# తెలుగు రాజకీయాల్లోకి నటి కస్తూరి...

**తిరుపతి, నవంబర్ 6, పెన్ పవర్:** తమిళనాడులో అధికార డీఎంకే నేతల టార్చర్ భరించలేకపోతున్నానని, తనకు హైదరాబాద్ అభయం ఇచ్చిందన్నారు. ఇప్పటివరకూ తమిళ రాజకీయాలపై మాట్లాడాను, కానీ ఇప్పుడు చెబుతున్నా.. తెలుగు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తానని ప్రకటించారు. తనను ఎంతగానో ఆదరించిన తెలుగు వారికి తనను దూరం చేయాలన్న ప్రయత్నం జరుగుతుందన్నారు. తెలుగు ప్రజలకు తాను రుణపడి ఉంటున్నానని, ఇక్కడి రాజకీయాల్లోకి వచ్చి వారి కోసం పాటుపడతా అన్నారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యలపై వివరణ అడగకుండా తిట్టారని, తెలుగు ప్రజలు మాత్రం మీరు ఇలా అన్నారా, కామెంట్లు చేశారా వివరణ కోరారని.. దటీజ్ తెలుగు ప్రజలు అన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తాను అభిమానినని, ఆయన దారిలో నడుస్తానని నటి కస్తూర్తి సంచలన ప్రకటన చేశారు. నేను ఈరోజు ట్రెండింగ్ లో ఉన్నాను, కానీ మంచి విషయంలో కాదంటూ నటి కస్తూరి ఆవేదన వ్యక్తం చేశారు. తమిళంలో తాను చేసిన వ్యాఖ్యల్ని తెలుగులో తప్పుగా అనువాదం చేశారని తన ఇంటివద్ద తెలుగు మీడియాతో అన్నారు. సర్వ సామాజిక సమావేశంలో డీఎంకే చేసే అన్యాయాలు, నేరాలను విమర్శించడం, ఎత్తి చూపడంతో వారు తనపై దుష్ప్రచారం చేశారని కస్తూరి పేర్కొన్నారు. డీఎంకే సిద్ధాంతం తెలుగువాళ్లు తెలుసుకోవాలి. దేవుడు లేడని డీఎంకే నేతలు అంటారు. ముఖ్యంగా హిందూ దేవతలు, దేవుళ్ల లేరు. సనాతన ధర్మాన్ని విశ్వసించేవాళ్ల తెలివి తక్కువ వాళ్లు అని డీఎంకే వాళ్లు భావిస్తారు. బ్రాహ్మణులు అనేవారు స్థానికులు కాదు, పరదేశీయులు అని వాళ్లు దుష్ప్రచారం చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనేది కూడా డీఎంకే సిద్ధాంతం. ఈ విషయాలను ఎత్తిచూపానన్న కారణంగా నాపై ఎన్నో వదంతులు ప్రచారం చేశారు. తాగుబోతు అన్నారు. ఎవరెవరితోనే అక్రమ సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేసినా వాటిని అంతగా పట్టించుకోలేదు.తెలుగు ప్రజలను కస్తూరి కించపరిచిందంటూ తనపై డీఎంకే నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మాట్లాడిన ఆ వేదిక మీద తెలుగువాళ్లు కూడా ఉన్నారు. నా మెట్టినిల్లు తెలుగు ప్రాంతం. నా పిల్లల రక్తంలో తెలుగుదనం ఉంది. ఎవరు వచ్చినా తెలుగువాళ్లు ప్రేమ చూపిస్తారు. వేరే వాళ్లను అయినా ప్రోత్సహించేతత్వం వారిది. ఒక నేత ఫ్యామిలీని ఉద్దేశించి మాట్లాడా. ఓపెన్ గా దీని గురించి నిజాలు చెప్పినా ఇది మరో రగడ, కేసు అవుతుంది. రాజకీయాల్లో నేను లేకుండా చేయాలన్నది డీఎంకే నేతల ఉద్దేశం. అందుకు నన్ను టార్గెట్ చేసుకుని, నా వ్యాఖ్యల్ని దుష్ప్రచారం చేస్తున్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం సమయంలో తెలుగు వారు ఎంతో బాధపడ్డారు. ఈ విషయంపై డీఎంకే వాళ్లు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మీరు రోజూ బీఫ్ కొవ్వు తిన్నారు కదా, బాగుందా, రోజూ అలాగే తినండంటూ డీఎంకే నేతలు తెలుగు వారిని అపహాస్యం చేశారు. కేవలం తెలుగు ప్రాంతం నుంచి తమిళనాడుకు వలస వచ్చిన వారిని ఉద్దేశించి మాట్లాడా. ఎక్కడినుంచి వచ్చినా వారి సొంతమని చెప్పలేకపోతున్నారు. తమిళనాడులో 5 మంది తమిళ మంత్రులు ఉన్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ విషయం తెలిసి సమస్య అవుతుందని, డీఎంకే నేతలు నా వ్యాఖ్యల్ని వక్రీకరించారు. తెలుగు వారిపై దుష్ప్రచారం చేసిన బాధ పెట్టిన డీఎంకే నేతలు క్షమాపణ చెప్పాలి. తెలుగు వారి మనోభావాలను దెబ్బతీసిన వ్యక్తులు సారీ చెప్పకపోతే వారి తరఫున నేను క్షమాపణ చెబుతాను' అన్నారు.తాను తమిళంలో చేసిన కామెంట్లను డీఎంకే నేతలు తెలుగు, ఇంగ్లీష్ లో తప్పుగా అనువాదం చేసి ఏపీ, తెలంగాణలోని తెలుగు వారికి వీడియోలు షేర్ చేస్తున్నారని నటి కస్తూరి తెలిపారు. మొన్నటివరకూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై దారుణమైన కామెంట్స్ చేసిన డీఎంకే నేతలు, నేడు ప్రేమ కురిపిస్తూ ఆయనకు ఎందుకు ట్యాగ్ చేస్తున్నారని ఆలోచించాలన్నారు. డీఎంకే నేతలు చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని నమ్మకుండా తెలుగు ప్రజలు తిప్పికొట్టాలని, మీ అమ్మాయిని నమ్మాలన్నారు. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే నేతలు నుంచి తాను నటిగా, మహిళగా, నాయకురాలిగా ప్రతిరోజూ వేధింపులు ఎదుర్కొంటున్నానని సంచలన విషయాలు తెలిపారు

# విజయనగరం బరిలో టీడీపీ నిలిచేనా



**విజయనగరం, నవంబర్ 6 పెన్ పవర్:** విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక నోటిఫికేషన్ వచ్చింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమయింది. వైసీపీ ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుపై అనర్హతా వేటు వేయడంతో ఈ ఉపఎన్నిక వచ్చింది. తనపై అనర్హతా వేటు వేయడాన్ని రఘురాజు హైకోర్టులో సవాల్ చేశారు. కోర్టులో విచారణ జరగాల్సి ఉన్నప్పటికీ ఎన్నికల సంఘం షెడ్యూల్ ఇచ్చేసింది. ఈ కారణంగా కోర్టు జోక్యం చేసుకునే అవకాశాలు కూడా తక్కువేనని భావిస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభమైనందున కొనసాగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి ఉపఎన్నికకు పదకొండో తేదీ వరకూ నామినేషన్ల గడువు ఉంది. 28వ తేదీన పోలింగ్ జరుగుతుంది. విజయనగరం ఎమ్మెల్సీగా ఉన్న ఇందుకూరి రఘురాజు కుటుంబసభ్యులు ఎన్నికల సమయంలో టీడీపీలో చేరారు. ఆయన చేరలేదు. అయితే టీడీపీ ప్రచారంలో పాల్గొంటున్నారని చెప్పిఆయనపై రాత్రికి రాత్రి అనర్హతా వేటు వేశారు. గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు టీడీపీ బాయ్ కాట్ చేసింది. దీంతో సహజంగానే వైసీపీకి పార్టీకి మెజార్టీ ఉంది. విశాఖలో ఉపఎన్నిక జరిగితే బొత్సకు బాధ్యత ఇచ్చారు. ఆయననే అభ్యర్థిగా ఖరారు చేశారు. ఇప్పుడు కూడా ఆయన కుటుంబానికే జగన్ టిక్కెట్ ఆఫర్ చేస్తారని గెలిపించుకోవాల్సిన బాధ్యత ఆయన మీదనే పెడతారు. బొత్స కుటుంబంలోని అభ్యర్థి అయితేనే బలమైన అభ్యర్థిగా ఉంటారన్న అంచనాలు ఉన్నాయి. విజయనగరం స్థానిక సంస్థల్లో మొత్తం ఓటర్లు 753 మంది ఉన్నారు. వీరిలో వైసీపీకి 548 మంది, టీడీపీకి 156, జనసేనకు 13 మంది ఉన్నారు. స్వతంత్రులు 14 మంది ఉండగా ఇండిపెండెంట్లుగా గెలిచిన వారు 22 మంది ఉన్నారు. ఎలా చూసినా వైసీపీకి పూర్తి మెజార్టీ ఉంది. కానీ ఎన్నికల ఫలితాల తర్వాత చాలా మంది టీడీపీలో చేరిపోయారు. బొత్స కూడా అంటీ ముట్టనట్లుగా ఉంటున్నారు. ఆయన మేనల్లుడు మజ్జి శ్రీనివాసే అంతా చూసుకుంటున్నారు. ఉత్తరాంధ్ర ఇంచార్జ్ పదవిని మళ్లీ విజయసాయిరెడ్డికి ఇచ్చారు. ఆయన ఇంకా ఉపఎన్నికపై దృష్టి పెట్టలేదు. మరో వైపు బొత్స సత్యనారాయణ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ ఉపఎన్నిక కోసం ఆయన తిరిగి వస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. వైసీపీ తరపున ఎవరు పోటీ చేసినా అది బొత్స కు టుంబం నుంచే ఉంటుందని అంటున్నారు. ఇప్పటికీ వైసీపీ కూడా అభ్యర్థిపై ఎలాంటి కసరత్తులు చేయలేకపోయింది. విజయనగరం జిల్లా కాబట్టి బొత్స మాటే నెగ్గుతుంది. టీడీపీ ఎన్నికల్లో పోటీ చేస్తుందా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత లేదు. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా టీడీపీ ఉంది. శాఖ స్థానిక సంస్థల విషయంలో టీడీపీ నేతలు మెజార్టీ ఓటర్లు ఉన్నారని భరోసా ఇవ్వలేకపోవడంతో బొత్సకు వాకోవర్ లభించింది. విజయనగరం జిల్లా నేతలు ఏం చేస్తారన్నదానిపై చర్చ నడుస్తోంది. ఒక వేళ పోటీ పెట్టాలనుకుంటే అనర్హతా వేటు పడిన ఇందుకూరి రఘురాజుకే టీడీపీ చాన్స ఇవ్వాలన్న సూచనలు ఉన్నాయి. గత ఎన్నికల తరవాత వైసీపీ క్యాడర్ టీడీపీ, జనసేనల్లో చేరిపోయారు. రఘురాజు వర్గం ఎన్నికలకు ముందు టీడీపీలో చేరిపోయింది. వైసీపీ, టీడీపీ ఇద్దరూ పోటీ చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో రసవత్తరమైన పోటీ జరుగుతుంది. ఎవరైనా వెనక్కి తగ్గితే మాత్రం.. ఏకగ్రీవం అవుతుంది.

# అమరావతిలో లగ్జరీ విల్లాలకు డిమాండ్



**గుంటూరు, నవంబర్ 6, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్ బూమ్ క్రమంగా పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిపై ఫోకస్ పెట్టడంతో.. భూముల ధరలు పెరుగుతున్నాయని అంటున్నారు. ఎక్కువ మంది లగ్జరీ విల్లాలపై పెట్టుబడి పెడుతున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయనే టాక్ వినిపిస్తోంది. అందుకు కారణం.. అమరావతిలో మళ్లీ పనులు ప్రారంభం కావడమేనని చెబుతున్నారు. గతంలో అమరావతి ప్రాంతంలో భూముల ధరలు పడిపోయాయి. ఎక్కువ రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగలేదు. కానీ.. గిడిచిన రెండు నెలలుగా భూ క్రయవిక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి.అమరావతి ప్రాంతంలో భూమి లేని వారు కొత్తగా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కేవలం ఏపీ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి భూమిని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ- గుంటూరు మధ్యలో భూములు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే కృష్ణా నది తీరం వెంట భూముల ధరలు అమాంతం పెరిగాయి. గతంలో ఎకరం రూ.30 లక్షలు ఉంటే.. ఇప్పుడు మూడింతలు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.ఇక్కడ భూములు ఉన్నవారు ఇప్పుడు ఎక్కువగా లగ్జరీ విల్లాలపై ఫోకస్ పెడుతున్నారు. లగ్జరీ విల్లాలు నిర్మించి విక్రయించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు ఎక్కువమంది లగ్జరీ విల్లాలపై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. రియల్టర్లతో అగ్రిమెంట్ చేసుకొని.. విల్లాల నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు. భవిష్యత్తులో వీటికి డిమాండ్ ఎక్కువ ఉంటుందని ఆశిస్తున్నారు.అమరావతికి సమీపంలో ఆకర్షణీయమైన ప్రదేశాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం కూడా అమరావతిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆయా పరిసరాల్లో ఇళ్ల ప్లాట్ల ధరలు కూడా పెరిగిపోయాయి. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెంటున్నర స్థలం రూ.13 లక్షలు చెప్పిన వారు.. ఇప్పుడు రూ.20 లక్షల పైనే చెబుతున్నారు.అమరావతి ప్రాంతంలోని 22 మండలాలు, 87 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం కానుందని తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో భూములకు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉన్న మైలవరం, గన్నవరం, నూజివీడు, గుడివాడ, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, పెడన, మచిలీపట్నం, దెందులూరు నియోజకవర్గాల్లోని భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈ ప్రాంతాల్లోనూ కొనుగోళ్లు ఊపందుకున్నాయి.అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. కృష్ణా నదిపై 3.2 కి.మీ. మేర రైల్వే వంతెన నిర్మాణం జరగనుంది. రూ.2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా.. నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం లభించింది. దీని కారణంగా కూడా భూములకు ధరలు పెరిగాయి. ఆర్థికంగా ఇబ్బందిలేని రైతులు కాంప్లెక్స్‌లు నిర్మించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు.ఇవే కాకుండా రాజధానిలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను నిర్మించే అవకాశం ఉంది. అటు ప్రైవేట్ సంస్థలు కూడా నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది. దీంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో భూములు కొన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు చదును చేసి.. మళ్లీ వ్యాపారం మొదలుపెట్టారు.

# ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో విరాట్, రోహిత్‌లకు షాక్.. అదరగొట్టిన రిషబ్ పంత్

### టాప్-10లోకి ప్రవేశించి 6వ స్థానంలో నిలిచిన పంత్

### ఒక స్థానం దిగజారి 4వ ర్యాంకుకు పడిపోయిన యశస్వి జైస్వాల్

### టాప్-20లోకి దిగజారిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ లేటెస్ట్ ర్యాంకులు విడుదలయ్యాయి. ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో టీమిండియా వైట్ వాష్‌కి గురైనప్పటికీ.. వ్యక్తిగతంగా అద్భుతంగా రాణించిన యువ ఆటగాడు రిషబ్ పంత్ మరోసారి టాప్-10లోకి ప్రవేశించాడు. ఐదు స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకులో నిలిచాడు. ఇక ఈ సిరీస్‌లో ఫర్వాలేదనిపించిన ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఒక స్థానాన్ని కోల్పోయి 4వ ర్యాంకులో నిలిచాడు.
ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్, న్యూజిలాండ్ దిగ్గజం కేన్ విలియమ్సన్, ఇంగ్లండ్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ వరుసగా తొలి మూడు ర్యాంకుల్లో నిలిచారు. భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అదరగొట్టిన కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ ఏకంగా 8 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా 8వ స్థానంలో, పాకిస్థాన్ బ్యాటర్ షకీల్ 9వ ర్యాంకులో, ఆస్ట్రేలియా టాప్ ఆర్డర్ బ్యాటర్ మార్నస్ లబూషేన్ 10వ ర్యాంకులో నిలిచారు.

**టాప్-20లోకి దిగజారిన విరాట్, రోహిత్ శర్మ...**

న్యూజిలాండ్-భారత్ మధ్య మూడు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో దారుణాతిదారుణంగా విఫలమైన టీమిండియా స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, కెప్టెన్ రోహిత్ శర్మ ఇద్దరి ర్యాంకింగ్స్ భారీగా దిగజారాయి. కోహ్లీ మొత్తం 8 స్థానాలు కోల్పోయి ప్రస్తుతం 22వ ర్యాంక్‌లో నిలిచాడు. మూడు మ్యాచ్‌ల్లో కలిపి 91 పరుగులు మాత్రమే చేసిన రోహిత్ శర్మ 2 స్థానాలు దిగజారి 26వ స్థానానికి పడిపోయాడు. కాగా ఇటీవల స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ చక్కగా రాణించాడు. 43.60 సగటుతో 261 పరుగులు కొట్టి భారత్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. మరోవైపు ఓపెనర్ యశస్వి జైస్వాల్ ఈ సిరీస్‌లో కేవలం 31.66 సగటుతో 190 పరుగులే సాధించినప్పటికీ... ఈ క్యాలెండర్ ఏడాదిలో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే.

# ఆర్‌సీబీతో నా ప్రయాణం ముగిసిపోలేదు... ఫ్రాంచైజీ రిటెన్షన్స్‌పై మ్యాక్స్‌వెల్ రియాక్షన్

### 2021 నుంచి ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్న మ్యాక్స్‌వెల్

### ఈ స్టార్ ఆటగాడిని ఈసారి వేలంలోకి వదిలేసిన ఆర్‌సీబీ

### తనను ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోకపోవడంపై స్పందించిన మ్యాక్సీ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌కు ఐపీఎల్ ఫ్రాంచైజీ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తో ప్రత్యేక అనుబంధం ఉంది. 2021 నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ స్టార్ ఆటగాడిని ఈసారి ఆర్‌సీబీ వేలంలోకి వదిలేసింది. ఆర్‌సీబీ యాజమాన్యం నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే, తాజాగా తనను ఆర్‌సీబీ అట్టిపెట్టుకోకపోవడంపై మ్యాక్స్‌వెల్ స్పందించాడు. రిటెన్షన్స్ పట్ల ఫ్రాంచైజీ యాజమాన్యం తనతో మాట్లాడి అన్ని వివరించిందన్నాడు. ఈ సందర్భంగా బెంగళూరుతో తన ప్రయాణం ఇంకా ముగిసిపోలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు."రిటెన్షన్స్ నేపథ్యంలో కోచ్ ఆండీ ఫ్లవర్, జట్టు డైరెక్టర్ మో బొబాట్ నాతో వీడియో కాల్‌లో మాట్లాడారు. వాళ్లు నన్ను రిటైన్ చేసుకోకపోవడంపై వివరణ ఇచ్చారు. రిటెన్షన్స్‌కు వాళ్లకు కూడా ఓ ప్రాసెస్ ఉంటుంది. అది నేను అది అర్థం చేసుకోగలను. ఆర్సీబీతో నా జర్నీ ముగిసిందని నేను అనుకోవడం లేదు. మళ్లీ ఆ జట్టుతో భాగస్వామ్యం కావడానికి ఇష్టపడతాను. దాదాపు అరగంటపాటు నా గేమ్ గురించి, ఆర్‌సీబీ భవిష్యత్ స్ట్రాటజీ గురించి చర్చించాం. దాని పట్ల నేను చాలా సంతోషంగా ఉన్నా. ఆర్‌సీబీ తరపున ఆడడాన్ని చాలా ఎంజాయ్ చేశాను" అని ఇటీవల ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్‌తో మాట్లాడుతూ మ్యాక్స్‌వెల్ తెలిపాడు. అయితే, బెంగళూరు ఈసారి రూ. 83 కోట్ల భారీ మొత్తంతో వేలంలోకి వెళ్లనుంది. ఆ ఫ్రాంచైజీకి మూడు ఆర్టీఎమ్ కార్డులు సైతం అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మ్యాక్సీతో పాటు తమ పాత ఆటగాళ్లను వేలంలో కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఇక ఆర్‌సీబీ మ్యాక్స్‌వెల్‌తో పాటు కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్, కామెరూన్ గ్రీన్, విల్ జాక్స్ వంటి హిట్టర్లను కూడా వదిలేసిన విషయం తెలిసిందే.

# 13 ఏళ్ల తర్వాత ఐపీఎల్ వేలంలోకి జేమ్స్ అండర్సన్.. సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర ఎంతంటే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 మెగా వేలం తేదీలను బీసీసీఐ మంగళవారం ప్రకటించింది. సౌదీ అరేబియాలోని జెడ్డాలో నవంబర్ 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ మెగా వేలం జరగనుంది. ఇక ఈ వేలం కోసం మొత్తం 1,574 మంది ఆటగాళ్లు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఇందులో 1,165 మంది భారత ఆటగాళ్లు ఉంటే.. 409 మంది విదేశీ ప్లేయర్లు ఉన్నారు. అలాగే ఈ జాబితాలో 1,224 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్లు, 320 క్యాప్డ్ ప్లేయర్లు, మరో 30 మంది అసోసియేట్ దేశాల క్రికెటర్లు ఉన్నారు. 1,574 మంది ఆటగాళ్లతో కూడిన సుదీర్ఘ జాబితాలో రాజస్థాన్ రాయల్స్ మాజీ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన పేరు నమోదు చేసుకోలేదు. ఇక ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ కెప్టెన్లుగా విడుదలైన రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్ రూ. 2 కోట్ల కనీస ధరతో జాబితాలో ఉన్నట్లు ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్ఫో నివేదిక పేర్కొంది.

**రూ. 2 కోట్ల కనీస ధర కలిగిన ఇతర భారత ఆటగాళ్లు**

రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, ఖలీల్ అహ్మద్, దీపక్ చాహర్, వెంకటేశ్ అయ్యర్, అవేశ్ ఖాన్, ఇషాన్ కిషన్, ముఖేష్ కుమార్, భువనేశ్వర్ కుమార్, ప్రసిద్ధ్ కృష్ణ, టి నటరాజన్, దేవదత్ పడిక్కల్, కృనాల్ పాండ్యా, హర్షల్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, మహమ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్.

**సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర రూ.75 లక్షలు**

ఇక టీమిండియా యువ ఆటగాళ్లు పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్ కనీస ధర రూ.75 లక్షలు మాత్రమే. ఇటీవల ముంబయి రంజీ జట్టులోంచి ఉద్వాసనకు గురైన పృథ్వీ షా గత సీజన్ వరకు ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. సర్ఫరాజ్ ఖాన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) తరపున ఆడాడు.
మరోవైపు 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్ రికార్డు ధర రూ. 24.50 కోట్లకు కొనుగోలు చేసిన ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ కనీస ధర రూ.2 కోట్లు.

**అనూహ్యంగా ఐపీఎల్ వేలంలోకి జేమ్స్ అండర్సన్**

ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ అండర్సన్ అనూహ్యంగా మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. రూ.1.25 కోట్ల బేస్ ప్రైస్‌తో తన పేరును రిజిస్టర్ చేసుకున్నాడు. ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ 42 ఏళ్ల ఆటగాడు చివరిసారి 2011, 2012లో వేలంలో పాల్గొనగా ఎవరూ కొనుగోలు చేయలేదు. దాంతో ఆ తర్వాత అండర్సన్ ఐపీఎల్ వైపు తొంగిచూడలేదు. ఇప్పుడు 13 ఏళ్ల తర్వాత ఐపీఎల్‌లోకి అడుగుపెట్టాలని చూడటం ఆసక్తికరంగా మారింది.

# క్లోజప్ లో లెజెండ్ బ్యూటీ అందాలు చూపు తిప్పుకోనివ్వడం లేదు

రెయిన్ బో అనే తెలుగు సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ సోనాల్ చౌహాన్. ఈ అమ్మడు తెలుగు లో బాలకృష్ణకు జోడీగా లెజెండ్ చిత్రంలో నటించి సూపర్ హిట్ ను దక్కించుకుంది. ఆ తర్వాత కూడా పలు తెలుగు సినిమాల్లో నటించి సక్సెస్ లను దక్కించుకుంది.
కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో స్టార్ స్టేటస్ దక్కలేదు. హీరోయిన్ గా సోనాల్ చౌహాన్ పదిహేను సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది.



శ్రియ శరణ్ అద్భుతమైన లుక్స్

సాధారణంగా ఇన్నాళ్లు కెరీర్ లో స్టార్ హీరోయిన్స్ మాత్రమే కొనసాగగలరు. కానీ ఈ అమ్మడు అందాల ఆరబోత తో పాటు వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను చేసుకుంటూ ఉండటం వల్ల కెరీర్ కంటిన్యూ అవుతోంది. రెగ్యులర్ గా సోషల్ మీడియా లో ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా థైస్ ను ఎక్స్ పోజ్ చేస్తూ క్లీ వేజ్ షో చేసిన ఫోటో షూట్ ను షేర్ చేయడం జరిగింది. క్లోజప్ లో సోనాల్ చౌహాన్ యొక్క అందాలను చూస్తూ ఉంటే చూపు తిప్పుకోవడం కూడా సాధ్యం అవ్వడం లేదు అంటూ కామెంట్స్ వస్తున్నాయి. వయసు పెరిగిన కొద్ది మరింత అందంగా కనిపిస్తున్న ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత ఫోటో షూట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇదే రేంజ్ లో అందాల ఆరబోత చేస్తే ముందు ముందు మళ్లీ హీరోయిన్ గా బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని కామెంట్స్ వస్తున్నాయి.





### సినిమాతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్..

# బేబమ్మ సూపరమ్మా..?

ఉప్పెన బేబమ్మ ఈ మధ్య కాస్త డల్ అయినట్టు కనిపిస్తుంది. ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా ఎద్గిన అమ్మడు వరుస ఛాన్స్ లు అందుకున్నా కథల ఎంపిక లోపం వల్ల సినిమాలు ఫెయిల్ అవుతూ వచ్చాయి. నిజాన్ని త్వరగానే గుర్తించిన అమ్మడు ఇప్పుడు స్టోరీ సెలక్షన్ మీద ఎక్కువ ఫోకస్ చేస్తుంది. రీసెంట్ గా నాగ చైతన్య కస్టడీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి శెట్టి ఆ సినిమాతో హిట్ కొడుతుందని అనుకుంటే అది కాస్త యావరేజ్ గా నిలిచింది. ఇక ఈ సినిమా ప్రమోషన్స్ టైం లో లవ్ డేటింగ్ లాంటి విషయాల మీద ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది అమ్మడు. ప్రేమ స్వచ్ఛమైనది కానీ తను ఇప్పటివరకు అమ్మా నాన్న ప్రేమని తప్ప మరే ప్రేమ చూడలేదని అంటుంది. తనకు కాలేజ్ డేస్ లో బోలెడన్ని లవ్ లెటర్స్ వచ్చాయని కాని తనకు మాత్రం ఎలాంటి ఫీలింగ్ కలగలేదని అంటుంది. ప్రస్తుతం కృతి శెట్టి ఎవరినైనా ప్రేమిస్తుందా అన్న ప్రశ్న అడిగితే నేను అమ్మానాన్నలను ప్రేమిస్తున్నా అంటూ తెలివైన ఆన్సర్ ఇస్తుంది. అంతేకాదు సినిమాలతో ప్రేమ.. షూటింగ్స్ తో డేటింగ్ అంటూ కామెడీ చేస్తుంది. ప్రస్తుతానికి సినిమాలే తనకు ఇంపార్టెంట్ అని మిగతా విషయాన్ని తర్వాత అంటుంది. బేబమ్మ గా తెలుగు ప్రేక్షకులను అలరించిన కృతి శెట్టి వరుస సినిమాలు చేస్తున్నా కమర్షియల్ హిట్లు మాత్రం కొట్టట్లేదు. అందుకే ఇప్పుడు వచ్చిన ప్రతి ఛాన్స్ చేయకుండా కేవలం సెలెక్టెడ్ సినిమాలనే చేస్తూ వస్తుంది.
నాగ చైతన్య కస్టడీ కూడా వచ్చేసింది. ఇక నెక్స్ట్ అమ్మడు శర్వానంద్ సినిమాపై హోప్స్ పెట్టుకుంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com